RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 24 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మే.9, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



## భారత్ దెబ్బ..

### జైషే చీఫ్ సోదరుడు, ఐసీ-814 హైజాక్ సూత్రధారి

## అబ్దుల్ రవూఫ్ మృతి

ఢిల్లీ,:పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవం తంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది దేశం పాక్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేపట్టిన ఈ దాడులతో జైషేమహ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే అజార్ కుటుంబం మొత్తం హతమైన విషయం తెలిసిందే.



### పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా

## లక్ష్యం కాదు

**హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే**
**చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు**
**మైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవత్**

హైదరాబాద్, మే,8, తెలంగాణ పత్రిక: హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పడు ఆరోపణలు చేస్తు న్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.



### మద్యం స్కామ్ కేసులో

## నిందితులకు షాక్

### ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ

న్యూఢిల్లీ,మే8 : ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహా న్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్య ంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించిం ది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు.





### ఖమ్మంలో మెడికల్ కాలేజీ

## నిర్మాణానికి శంకుస్థాపన

పాల్గొన్న నలుగురు మంత్రులు

ఖమ్మం,మే8, తెలంగాణ పత్రిక: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు.



## రాజ్‌నాథ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం..

### అన్ని పార్టీలతో ఆపరేషన్ సిందూర్ వివరాలు పంచుకుంటున్న కేంద్రం

ఢిల్లీ,:ఆపరేషన్ సిందూర్ చేపట్టి భారత సైన్యం కేవలం 25 నిమిషాల్లోనే తొమ్మిది ఉగ్రస్థావరాలపై మిస్సైల్స్‌తో కురిపించింది. లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయాలు సహా తొమ్మిది ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను నేలమట్టం చేసింది. ఈదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. ఉదయం 11 గంటలకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అధ్యక్షతన అన్ని పార్టీల నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నిర్మలా సీతారామణ్, జై శంకర్, కిరణ్ రిజిజు సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను రక్షణ మంత్రి పంచుకుంటున్నారు.

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

### ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు



**హైదరాబాద్, మే,8, తెలంగాణ పత్రిక:** జమ్మూకశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు. భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు.

### సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ

న్యూఢిల్లీ,మే8 : భారత్–పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు– తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది.



## ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ...



న్యూఢిల్లీ,వే8, : ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భా రతదే శం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్గ్రాభ్భ్రాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు. ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది.

## బలూచీలో వరుస దాడులు

### ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

ఇస్లామాబాద్,మే8 : బీఎల్ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది.ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది.



# చిట్యాల కాషాయ దళపతిగా బుర్ర వెంకటేష్ గౌడ్

## విద్యార్థి నాయకునిగా రాజకీయ రంగ ప్రవేశం

### జాతీయ భావాలు కలిగిన నేతగా ప్రజల్లో గుర్తింపు

చిట్యాల, (తెలంగాణ పత్రిక):చిట్యాల మండల కాషాయ దళపతిగా మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ రెండవసారి నియమితులయ్యాడు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో జాతీయ సమైక్యతే లక్ష్యంగా.. హిందూ భావజాల వ్యాప్తికై బుర్ర వెంకటేష్ గౌడ్ విద్యార్థి దశలోనే జాతీయ భావాలను అలవర్చుకొని..దేశ సమైక్యతే లక్ష్యంగా పనిచేస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( %ూదీవూ%)లో చేరి..వివేకానందుని స్ఫూర్తితో..అనేకమంది విద్యార్థులను..ఉన్నత భావాలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్ది..విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశాడు. ఈ క్రమంలో విద్యార్థి పరిషత్ నాయకత్వం ఆయనకు వివిధ హోదాల్లో పని చేయడానికి అవకాశం కల్పించింది. ఏబీవీపీలో చిట్యాల మండల కన్వీనర్ గా, భూపాలపల్లి బాగ్ ప్రముఖ్ గా పనిచేసిన ఆయన అనంతరం భారతీయ జనతా యువమోర్చాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన యువమోర్చా ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఆయన అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ పటిష్టతకు విశేష కృషి చేస్తూ..ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తూ..ప్రభుత్వంపై పోరాటం చేస్తూ..పార్టీ ఎదుగుదలకు విశేష కృషి చేస్తున్న క్రమంలో ఆయనను బిజెపి చిట్యాల మండల ప్రధాన కార్యదర్శిగా, అనంతరం బిజెపి మండల అధ్యక్షుడిగా నియమించింది. కాగా రెండవసారి కూడా పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల సంస్థాగత ఎన్నికల్లో బుర్ర వెంకటేష్ గౌడ్ ను రెండవసారి భారతీయ జనతా పార్టీ చిట్యాల మండల శాఖ అధ్యక్షుడిగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు..కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఏడునూతల నిశిధర్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదీశ్వర్, దొంగల రాజేందర్, మరియు జిల్లా మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టాన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాషాయ జెండాను ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో తనకు సహకరించిన వారందరికీ పేరుపేరునా వెంకటేష్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి..

### భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే జీఎస్సార్..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,8 (తెలంగాణ పత్రిక): భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను రైతులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో తహశీల్దార్ శ్వేత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మా ట్లాడుతూ... భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను రైతులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టాల జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సులువైన మరియు పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోనే ఒక్క రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సమస్యలకు సంబంధించి దరఖా స్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మొత్తం 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రేగొండలో జరిగే భూ భారతి సదస్సుకు 10 లేదా 11వ తేదీన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల

# సాధనకు పటిష్ట కార్యాచరణ

### రాబోయే వానాకాలం పంటలో 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ విస్తరించాలి

### హార్టికల్చర్ శాఖ పని తీరు పై రివ్యూ నిర్వహించినజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి మే 08 ( తెలంగాణ పత్రిక) ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ పని తీరు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు.నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ తొలి శాసనసభ్యులు బండారి రాజి రెడ్డి కి ఘనంగా నివాళులర్పించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 8 (తెలంగాణ పత్రిక) ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ బండారి రాజిరెడ్డి అకాల మరణం ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు అని, అందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న మనిషి అని ,రాజకీయ నాయకులకు నైతిక విలువలతో కూడి ఉన్న స్వభావం ఉండాలని నిస్వార్థంతో ప్రజలకు సేవ చేయాలని చెప్పే ఆ నాయకుడు ఇక లేరు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి , కోకొండ జగన్,బాణాల నారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి చేర్యాల శ్రీనివాస్, బంటి గౌడ్ మొదలగువారు నివాళులర్పించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



బోథ్, మే 08,తెలంగాణ పత్రిక బోథ్ మండలం పాట్నాపూర్ గ్రామంలో" రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. బి. రాజేశ్వరి, ప్రొఫెసర్ (ప్లాంట్ పాథోలజీ), డా. జి. మంజులత, ప్రొఫెసర్ (అగ్రోనమీ) పాల్గొని వ్యవసాయంలో తక్కువ యూరియా వాడకం, అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం, ఎరువులు పురుగు మందులు, గడ్డి మందుల రసీదులను భద్రపరచడం, సాగునీటి ఆదా చేయడం, పంట మార్పిడి పద్ధతి పాటించడం, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వంటి ఆరు అంశాల గురించి, జిల్లాలో సాగుచేసే ముఖ్యమైన పంటల్లో విత్తన శుద్ధి, సమగ్ర సస్య రక్షణ చర్యలు అధిక సాంద్రతలో ప్రత్తి సాగు మీద చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ స్వామి మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టవలసిన సాంకేతిక పద్ధతులు, జొన్న లేప ని పశువులు తినటం వలన కలిగిన పరిణామాలు గురించి తెలియజేయడం జరిగింది మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఎల్. రవితేజ ప్రభుత్వ%శీ% అందిస్తున్న సహాయ సహకారాలు స్కీములు గురించి తెలియజేయడం జరిగింది. కె. క్రాంతికుమార్, ఉద్యానవన అధికారి మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తుపర్ల సేద్యం, కూరగాయల పంటల మీద అవగాహన కల్పించినారు. శ్రీ రమణ, డ్రీమ్స్ ఫౌండేషన్ ఎన్జీవో ప్రతినిది మాట్లాడుతూ ప్రకృతి సేద్యంతో కూరగాయాలను పండి%శీ%చి ఉపయోగించాలని అలాగే జీవామృతం చేసే పద్ధతులను తెలియజేశారు. కార్యక్రమం అనంతరం రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారి, వెటర్నరీ అసిస్టెంట్, డ్రీమ్స్ ఫౌండేషన్ తరపున ప్రతినిధులు, ముఖ్య అతిథులుగా బి గంగయ్య, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ గొర్ల రాజు యాదవ్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

### మొత్తం డబ్బులు చెల్లిస్తేనే

# నేషనల్ హైవే పనులకు భూమిలిస్తాం

**-అధికారులకు తేల్చి చెప్పిన బాధిత రైతులు -నలుగురైదుగురు రైతులు అంగీకరిస్తే..భూములకు హద్దులు ఏలా ఏర్పాటు చేస్తారు -అధికారులు రైతులను విభజించే కుట్రను మానుకోవాలి -నేషనల్ హైవే సర్వేకు రైతులు ఒప్పుకున్నట్లు అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వొద్దు**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,8 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్ర శివారు రైతుల వ్యవసాయ భూముల మీదుగా వెళుతున్న నేషనల్ హైవే నిర్మాణ పనులకు మొత్తం డబ్బులు చెల్లిస్తేనే భూమిలిస్తామని బాధిత రైతులు నేషనల్ హైవే నిర్మాణ పనుల కోసం భూములకు హద్దులు వేయడానికి వెళ్లిన సంబంధిత అధికారులు తహసిల్దార్ జాలీ సునీత, ఎస్ఐ బి అశోక్, ఆర్ఐ ఆర్ శివరామకృష్ణకు తేల్చి చెప్పారు. గురువారం బాధిత రైతులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నేషనల్ హైవే పనులకు హద్దులు వేయడానికి వచ్చిన అధికారులు నలుగురైదుగురు రైతులు నేషనల్ హైవే నిర్మాణ పనులకు అంగీకరిస్తేనే..హద్దులు ఎలా ఏర్పాటు చేస్తారని నిలదీశారు. మండల కేంద్రంలోని రైతుల భూముల నుండి వెళుతున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేకు తాము వ్యతిరేకం కాదని, భూమిలివ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. నలుగురైదుగురు రైతులకు కేవలం 23 లక్షల రూపాయల చొప్పున మాత్రమే నష్టపరిహారం ఇచ్చి..గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల కోసం భూములకు హద్దులు వేయడానికి ఏలా వస్తారని ప్రశ్నించారు. 98 శాతం రైతులకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని, ఎకరాకు 4లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తేనే గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులకు భూమిలిస్తామని అధికారులకు తేల్చి చెప్పినట్లు వారు తెలిపారు. అదేవిధంగా అధికారులు రైతులను విభజించే కుట్రను మానుకోవాలన్నారు. నేషనల్ హైవే సర్వేకు రైతులందరూ ఒప్పుకున్నట్లు అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు మోరే రవీందర్ రెడ్డి, అడ్డూరి రాజేందర్, అరికాంతపు కృష్ణారెడ్డి, గుండా బిక్షపతి, కొల్లూరు స్వప్న, గుర్రపు సునంద రెడ్డి, మోరే పద్మ, బోయిన్ కుమార్, బండారి శ్రీనివాస్, బండారి కొమురయ్య, మౌనిక, మోరే అనూష తదితరులున్నారు.

# ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం





హుజరాబాద్ మే 08 (తెలంగాణ పత్రిక) బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా దేశిని కోటి ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పొన్నం ప్రభాకర్ అన్న పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . దేశం కోటి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిండు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ పే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్న ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం పోరాడుతున్నాడు పొన్నం ప్రభాకర్ అన్న. అలాంటి గొప్ప నాయకుడు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు సుంకరి రమేష్ సాయిని రవి జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న .మారెపల్లి బిక్షపతి . ఎలగందుల స్వరూప శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గోల్లి పుల్లమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు పూదరి శివ,మరి రాంరెడ్డి,పంజాల అజయ్, ముద్దమల్ల రవి,పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు,ఎండి సజ్జు పాతకాల రమేష్,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ ఫామ్ సాగు...

# అత్యంత లాభదాయకం.!

### - జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 08 (తెలంగాణ పత్రిక): ఆయిల్ ఫామ్ సాగు అత్యంత లాభదాయకం, జిల్లా టార్గెట్ ను తప్పకుండా చేరుకునేలా అన్ని రైతు వేదికలలో రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని ప్రేరేపించాలని జిల్లా అదన కలెక్టర్ గరీమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 12339 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగుతుందన్నారు. అలాగే 2025-26 సంవత్సరానికి గాను 6500 ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఇప్పటివరకు 665 ఎకరాలు 188 మంది రైతులను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట 209 మంది రైతుల వద్దనుండి 492 టన్నుల గెలలు కటింగ్ చేసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో ఉన్న ఫ్యాక్టరీకి పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని... జిల్లాకు ఇచ్చిన 6500 ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలని తెలిపారు. రూ.300 కోట్లతో నిర్మాణం చేపడుతున్న ఆయిల్ పాం కర్మాగారం సైతం జూన్ లోగా పూర్తి అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ ఫాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలని సూచించారు. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలని, రైతులకు ఆయిల్ ఫాం గూర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయిలో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలని తెలిపారు. మీ మండలాల్లో పనిలో వెనకబడిన క్లస్టర్లను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలని సూచించారు. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలని... ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100 శాతం పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యానవన శాఖ వారు జారీ చేసిన ఆయిల్ ఫాం సాగు కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఫాసిజంపై సాధించిన విజయం

మే 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఫాసింజపై సాధించిన విజయం ఎనభయ్యవ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్నారు. 1945వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున సోషలిస్టు రష్యాకు చెందిన రెడార్మీ హిట్లర్ ఫాసిస్టు మూకలను నిర్ణయాత్మకంగా ఓడించి బెర్లిన్‌లోని రీచ్‌స్టాగ్ (జర్మనీ పార్లమెంట్ భవనం)పై ఎర్రజెండాను ఎగురవేశాయి. జాత్యహంకారంతో యావత్ ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని మొదలుపెట్టిన యుద్ధంలో అనివార్యంగా ఓటమిని చవిచూడనున్నానని ముందుగానే గ్రహించిన నాజీ హిట్లర్ ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో ఫాసిజంపై సాధించిన విజయానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది. 1920వ దశకంలో నెలకొన్న తీవ్ర ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి, రాజ్యాధికారంపై ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి పాలక శక్తులు ఫాసిజాన్ని ఆశ్రయించాయి. ప్రపంచవ్యాపంగా అనేక దేశాలలో కార్మికవర్గ పోరాటాలు వెల్లువెత్తి, కమ్యూనిస్టు ఉద్యమాలు ఉధృతంగా పెరుగుతూ వచ్చిన దశాబ్దాల కాలం అది. రష్యాలో 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం విజయవంతం కావడం, సమాజంలో అన్ని రకాల దోపిడీలను నిర్మూలించడంలో గొప్ప ముందంజ వేయడం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రజానీకానికి స్ఫూర్తినిచ్చింది. అధికారం కోల్పోయిన పాత పాలక వర్గాలు రెచ్చగొట్టిన అంతర్యుద్ధాన్ని, చుట్టుముట్టిన సామ్రాజవాద శక్తులను నవజాత రష్యన్ సోషలిస్టు సమాజం విజయవంతంగా ఎదుర్కొని అధిగమించిన తీరును ప్రత్యక్షంగా గమనించారు. ఈ పరిణామాలతో స్ఫూర్తి పొందిన జర్మనీ, హంగేరీ దేశాలలోని కార్మికవర్గం ఆయా దేశాల్లోని పాలక వర్గాలను అధికారం నుండి కూలదోయడానికి ప్రయత్నించింది. వివిధ కారణాల రీత్యా ఈ తిరుగుబాట్లు విఫలం అయ్యాయి. కానీ పాలక బూర్జువా వర్గం ఈ పరిణామాలతో అప్రమత్తం అయ్యింది. ఆర్థిక సంక్షోభ కాలంలో కార్మిక వర్గానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీలు అధికారం చేజిక్కించుకోకుండా చూడడానికి పాలక శక్తులు రకరకాల ఫాసిస్టు ఎత్తుగడలను అవలంభించాయి. ఇటలీలో ముస్సోలిని, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో హిరోహితోలు ఫాసిస్టు శక్తులకు ప్రాతినిధ్యం వహించారు. ఆయా దేశాల్లో ఫాసిజం తలెత్తడానికి దేశీయ బూర్జువా వర్గంతో పాటు ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ వంటి పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం కూడా ఎంతగానో తోడ్పడింది. ఫోర్ట్, రాక్‌ఫెల్లర్, కోకోకోలా వంటి బడా పారిశ్రామిక సంస్థలు ఫాసిజం అభివృద్ధి చెందడానికి బహిరంగంగానే తోడ్పాటునిచ్చాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే ఫాసిజం అంటే 'కార్మికవర్గ విప్లవాలకు బెదిరి ఫైనాన్స్ పెట్టుబడి బాహాటంగా ఉగ్రవాద నియంతృత్వానికి పాల్పడడం' అని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకుడు, ఫాసిస్టు వ్యతిరేక యోధుడు అయిన జార్జి డెమిట్రోవ్ నిర్వచించాడు. హిట్లర్ జర్మనీని పున: సైనికీకరించడం గురించి మొదట్లో పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం ఆందోళన పడలేదు. ఈ భూమ్మీద నుండి కమ్యూనిజాన్ని తుడిచిపెడతాను అన్న హిట్లర్ లక్ష్య ప్రకటనను విశ్వసించారు. వాళ్ళు కోరుకునేది కూడా అదే. నాడు బ్రిటన్ ప్రధానిగా ఉన్న విన్‌స్టన్ చర్చిల్ కమ్యూనిజం పట్ల తనకు ఉన్న తీవ్ర విద్వేషాన్ని ఎన్నడూ దాచిపెట్టుకోలేదు. కమ్యూనిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడని ఈ పెట్టుబడిదారీ దేశాలు గట్టిగా నమ్మాయి. ఈ గుడ్డి నమ్మకంతోనే హిట్లర్ యూరప్ దేశాల మీద యుద్ధానికి దిగినప్పుడు అతన్ని నిలవరించడానికి ప్రయత్నించలేదు. హిట్లర్ ఫాసిజాన్ని తిప్పికొట్టడానికి 'ఫ్రంట్' కడదాం రమ్మని స్టాలిన్ ప్రతిపాదించినపుడు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలు గట్టిగా తిరస్కరించాయి. హిట్లర్ తన సైన్యాన్ని ఫ్రాన్స్ మీదకు నడిపించి ఆ దేశాన్ని ఓడించి, బ్రిటన్‌ను బెదిరించిన తరువాత ఆ దేశాలు కళ్లు తెరిచాయి, హిట్లర్ ప్రమాదాన్ని గ్రహించాయి. అయినా 'ఫాసిజానికి వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం' అని స్టాలిన్ పదేపదే చేసిన ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేశాయి. సోషలిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడన్న ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఆశలతోనే ఫాసిజంపై రెండవ దిక్కు నుంచి సాగించాల్సిన యుద్ధాన్ని అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు రెండేళ్లు ఆలస్యంగా మొదలుపెట్టాయి. ఇన్ని ఆటంకాల మధ్యన హిట్లర్ నాజీ సైన్యాన్ని ఎదుర్కొని, ఫాసిజాన్ని మట్టి కరిపించడంలో సోషలిస్టు రష్యా కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో 2 కోట్ల మంది రష్యన్లు అసువులు బాశారు. 30 లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. దేశీయ పరిశ్రమలు, వ్యవసాయం ఘోరంగా దెబ్బతినిపోయాయి. ఇళు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర మౌలిక వసతులు శిధిలాల గుట్టలుగా మారాయి. స్టాలిన్ గ్రాడ్, లెనిన్ గ్రాడ్, కురుస్క్ ప్రాంతాలలో జర్మన్ ఫాసిస్టు మూకలను ఎదుర్కొని తిప్పికొట్టడంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. మాతృ దేశానికి చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని నిలబెట్టుకోవడానికి సోవియట్ సైన్యాలు భీకర పోరాటం సాగించాయి. రెడార్మీ సాధించిన ఈ విజయాలు చూశాక అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు హిట్లర్‌ను ఓడించవచ్చన్న నమ్మకం కలిగింది. హిట్లర్ సైన్యాన్ని సోవియట్ భూభాగం నుంచి నిర్ణయాత్మకంగా, విజయవంతంగా వెనక్కి తిప్పికొట్టడం మొదలవడం చూసి అప్పుడు పై మూడు దేశాలు జర్మనీ మీద రెండవ దిక్కు నుంచి దాడులు మొదలుపెట్టాయి. సోవియట్ రెడార్మీ కేవలం తమ భూభాగం నుంచి నాజీ సైన్యాన్ని తిప్పికొట్టడంతో సరిపెట్టుకోకుండా కమ్యూనిస్టు అంతర్జాతీయ స్ఫూర్తితో జర్మనీ రాజధాని బెర్లిన్ వైపుగా దూసుకుపోతూ అంతకు ముందు హిట్లర్ పాదాక్రాంతం చేసుకున్న యూరప్ దేశాల భూభాగాలను ఒకటొకటిగా విముక్తం చేశాయి. ఈ క్రమంలో ఫాసిస్టు ఆక్రమిత దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు వీరోచిత పాత్ర పోషించాయి. ఆయా దేశాల్లో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు పెంపొందించడానికి, గెరిల్లా దాడులు నిర్వహించడానికి కృషి చేశాయి. అత్యంత ధైర్య సాహసాలతో సాగిన ఈ కృషికి విస్తృతమైన మన్నన లభించింది. హిట్లర్ ఓటమి చవిచూశాక నాజీ సైన్యం ఆక్రమించుకున్న అనేక దేశాల్లోని ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను సోషలిస్టు పంథా వైపు నడిపించే కృషి చేపట్టాయి. ఈ క్రమంలోనే అనేక తూర్పు యూరప్ దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా అవతరించాయి. ఫ్రాన్స్, స్పెయిన్ వంటి పశ్చిమ యూరప్ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగాయి. కమ్యూనిజం ప్రాభవాన్ని, సోషలిజం విస్తరణలను దృష్టిలో ఉంచుకుని బూర్జువావర్గం 'సంక్షేమ రాజ్యా'ల భావన ఉనికిలోకి వచ్చింది. ఫాసిజాన్ని నిర్ణయాత్మకంగా ఓడించడంలో సోవియట్ సోషలిస్టు రష్యా, రెడార్మీ నిర్వహించిన మహత్తర పాత్రను తుడిచిపెట్టేదానికి పెట్టుబడిదారీ వర్గాలు శతథా ప్రయత్నించి విఫలమయ్యాయి. చరిత్రను వక్రీకరించడానికి సాంస్కృతిక రంగాన్ని ఒక సాధనంగా వాడుకున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం మీద హాలీవుడ్ నిర్మించిన సినిమాలు ఇందుకు ఒక ఉదాహరణ. ఈ యుద్ధంలో అమెరికా, బ్రిటన్‌లు పోషించిన పాత్రను ఎక్కువ చేసి చూపిస్తూ, రెడార్మీ నిర్ణయాత్మక పాత్రను కావాలనే తక్కువ చేసి చూపడమో లేదా పూర్తిగా విస్మరించడమో చేశాయి. సోషలిజానికి ఎందురుదెబ్బ తగిలి సోవియట్ సోషలిస్టు రష్యా విచ్ఛిన్నమైపోయాక చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలు మరింత ఊపందుకున్నాయి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి

## ఆర్గానిక్. ఫామింగ్, వ్యవసాయ పనిముట్లపై రైతులు మొగ్గు చూపాలి

### -జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిష) సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సూచన

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)08 మే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం జరిగింది ఈ దిశ సమావేశానికి పార్లమెంటు సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఎంపీముఖ్యఅతిథిగాహాజరయ్యారు.విద్యా, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు.ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి , ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు ,ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తిచేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపీ దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ నిధుల నుండి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లఫ్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపర్డెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025.26 లో శాంక్షన్ అవుతుందని తెలిపారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్ఫ్లవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల ఎకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచార కల్పించాలని ఎంపీ ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు ,లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహారయాత్రలు వెచ్చించిన అంశాలనువాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలుతీరును అడిగి తెలుసుకున్నారు నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు గుమ్మడిదల నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్యవివాహాలనునిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్లోజాయిన్అయ్యేవిధంగాచర్యలుతీసుకుంటున్నామన్నారు సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీ గారికి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతోమోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలనిజిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది ఉన్నగ్రామపంచాయతీని గుర్తించి, ఆ




గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించగా ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలియోజనఅనేదిహొభారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకంహొ. ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగ సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు . ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణంప్రజలనుప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు. 10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని,బాల్యవివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ ఎఫ్ సి ఎల్. యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన కార్మిక సంఘాలు

### - ఈనెల 20 సమ్మెలో సమస్త కార్మిక వర్గం పాల్గొనాలి- మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక్క తాటిపైకి రావాలి



గోదావరిఖని:మే8( తెలంగాణ పత్రిక ప్రతినిధి). జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఎఫ్ సి ఎల్ లో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారీ సునీల్, సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు దాముక లచ్చన్న, టి సి కె ఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఏఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటినుండి కార్మిక చట్టాలను కాలరాస్తున్నది. నాలుగు లేబర్ కోర్లను ప్రవేశపెట్టి పోరాడి సాధించుకున్న హక్కులపై దాడి చేస్తున్నది. కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసేందుకు కొత్త చట్టాలను రూపొందించింది. ఈ విధానాల పైన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఫెడరేషన్లు స్వతంత్ర సంఘాలు అన్ని కలిసి మే 20వ తేదీన జాతీయ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మె కార్మికులకు ప్రయోజనాల కోసం కార్మిక హక్కుల కోసం కార్మిక చట్టాల కోసం జరుగుతున్న సమ్మె. ఈ సమ్మెలో సమస్త కార్మిక వర్గం పాల్గొని మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలి. ఈ సమ్మెలో ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అంతా కూడా పాల్గొని మద్దతు ఇవ్వాలని . కార్మిక వర్గం ఒకతాటిపైకి రావాలని మే 24 జరిగే సమ్మెలో నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఐ రాజేశం, శనగల శ్రీనివాస్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,8:తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడూరి రఘుపతి రెడ్డి–అరుణ దంపతుల కుమారుడు గోవర్ధన్ రెడ్డి–కావ్య దంపతుల వివాహ వేడుకలు హన్మకొండ జిల్లాలోని పరకాల పట్టణంలో గల ఎంఎన్ రావు గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మొగుళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్ నూతన వధూవరులకు అక్షింతలు వేసి..ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో..ఏడడుగుల అనుబంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆయన కాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి గోదారి, గట్టు శ్రీకాంత్,దుర్గం అభినయ్ తదితరులున్నారు.

# ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై చట్టపరమైన చర్యలు తీసుకోండి...

### బిజెపి శ్రేణులతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 8: దేశాన్ని , సైనికుల సాహసాన్ని కించ పరుస్తూ "ఆపరేషన్ సింధూర్" ను ఎగతాళి చేసే విధంగా సోషల్ మీడియా లో వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికోరుతూ గురువారం రోజున బిజెపి శ్రేణులతో కలిసిజిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడిలో 26 మందిని పొట్టన పెట్టుకున్న టెర్రరిస్టులకు గట్టిగా బుద్ధి చెప్పేందుకు భారత సైన్యం అత్యంత సాహసోపేతంగా ఆపరేషన్ సింధూర్ పేరిట దాయాది దేశంలోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేస్తే, దానిని తప్పుబట్టేవిధంగా ప్రొఫెసర్ సుజాత వ్యవహరించడం దుర్మార్గమని, ఇది ముమ్మాటికి దేశద్రోహమే నన్నారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైన్యాన్ని అభినందిస్తూ కులమతాలకు అతీతంగా భారతీయులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తుంటే, అర్బన్ నక్సలైట్లు జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆమెను సస్పెండ్ చేసి, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ,లేకుంటే భారత సైనిక శౌర్యపరాక్రమాలను కించపరిచేందుకు అర్బన్ నక్సలైట్లకు అనుమతిచ్చినట్టే అవుతుందని అన్నారు. టెర్రరిస్టులు మారణా యుధాలతో మనపై దాడి చేస్తుంటే, ఇలాంటి అర్బన్ నక్సలైట్లు ఆయుధాలు వాడకుండానే అంతకన్నా ఎక్కువే దేశంపై, దేశ సమగ్రతపై దాడి చేస్తున్నారని , ఇలాంటి దేశద్రోహ చర్యలకు పాల్పడే అర్బన్ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీ దూరం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడి బాధిత కుటుంబాలు



సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాల్సిన సమయంలో, సైనికుల మనోస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించడం ఎంత మాత్రం క్షమార్హం కాదన్నారు. పోలీస్ కమిషనర్ ని కలిసిన వారిలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కొలిపాక చంద్రమౌళి , నాయకులు లడ్డు ముందడ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరిచేలా , ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో యూనివర్సిటీ వద్ద నిరసన చేపట్టారు.మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ పెహల్గాంలో పాకిస్తాన్ ముష్కరులు ఒడిగొట్టిన దారుణానికి ప్రతీకారంగా "ఆపరేషన్ సింధూర్" పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను యావత్ దేశ ప్రజలు హర్షిస్తుంటే, బాధ్యతయుత హోదాలో శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ , రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సూరేపల్లి సుజాత సోషల్ మీడియా వేదిక అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్ర పంచదేశాలు సైతం ఉగ్రవాద నిర్మూలన విషయంలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సంఘీభావంప్రకటిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలోశాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాలో చేసిన పోస్టింగ్స్ దేశ సైనిక చర్యను అవమానించేలా ఉన్నాయన్నారు.. ఇవి ముమ్మాటికీ సైనికుల పోరాటాలను కించపరచడమేన న్నారు. బాధ్యతాయుతమైన ప్రొఫెసర్ గా ఉంటూ సమాజానికి, విద్యార్థి లోకానికి ఆదర్శంగా ఉండాల్సిన సుజాత సమాజాన్ని తప్పుదోవపట్టించేలా, రెచ్చగొట్టేలా వ్యవహరించడమే కాకుండా తాజాగా సైనికుల వీరోచిత పోరాటాలను కించపర్చేలా వ్యవహరించిన నేపథ్యంలో ప్రొఫెసర్ సుజాత పై పై చట్టపరంగా చర్యలుతీసుకొని, సస్పెండ్ చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం పనులకు భూమిపూజ



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 8: మానకొండూర్ మండలం శ్రీనివాస్ నగర్ లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భవ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధి, మండల విద్యాధికారి మధుసూదనాచారి, స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పిట్టల సతీష్, రామానుజం, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు సంకెళ్ళా..!




బోథ్, మే 8,తెలంగాణ పత్రిక:సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో ఎలాంటి సమాచారం,నోటీసు లేకుండా పోలీసులు సోదాలు నిర్వహించడం పట్ల బోథ్ ప్రెస్ క్లబ్ ఖండించింది. అధ్యక్షుడు సూది నరేష్ మాట్లాడుతూ... ప్రజల వైపు పత్రికలు ఉంటాయని, వార్తలు రాస్తే పత్రికలపై దాడులు చేయడం, పాత్రికేయులపై కేసులు నమోదు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ధనుంజయ్ రెడ్డి ని భయబ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి మచ్చ తేవద్దని అన్నారు. వెంటనే సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఆయన ఇంట్లో సోదాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ గొడిసెల, కోశాధికారి సంతోష్, పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## పోతంగల్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ: బోధన్ సబ్ కలెక్టర్



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 8. పోతంగల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహంతో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాన్ని సందర్శించి వారి సిబ్బందితో పలు విషయాలు మాట్లాడి సూచనలు చేశారు. పోతంగల్ మండలంలోని కొత్త రేషన్ కార్డులు, సభ్యుల చేరిక, ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు పోతంగల్ చెక్పోస్ట్ తనిఖీ చేస్తూ మంజీర నదిపై వెళ్తున్న ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని చెక్పోస్ట్ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్ రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సమ్మర్ క్యాంప్ సందర్శన



ధర్మసాగర్ మే 8 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడం కోసము తెలంగాణ ప్రభుత్వం వేసవి శిబిరాలను ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా గురువారం ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గర్ల్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపును జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి హనుమకొండ జి సిడి ఒ జి సునీత మండల విద్యాధికారి డాక్టర్ బి రామ్దన్ పాఠశాలను సందర్శించి వేసవి శిబిరంలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా విద్యాధికారి డి వాసంతి మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు డ్రాయింగ్ క్రీడలు పెయింటింగ్ యోగా మొదలగు ఉపయోగకరమైన రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణానంతరం విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ కూడా అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు అందరూ భాగస్తులు అవ్వాలని వేసవికాల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి మురళి స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యా యులు పాల్గుణ చారి పిడి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కరాటి వేణు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 8): తెలంగాణ పత్రిక తరపున మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం బడుగు బలహీన వర్గాలకు ప్రజాస్వామ్యంగా సేవ చేస్తూ నేను అంటే నేనే అనే నినాదంతో పేద ప్రజల యొక్క మనసులో మహోన్నతమైన స్థానాన్ని సంపాదించుకొని బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చినా నేనున్నాను అని భరోసా ఇస్తూ మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ మరియు సమాసర శాఖ మంత్రివర్యులు బాధ్యతలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని మన మధ్యలో కొనసాగుతున్న మన ప్రియతమ నాయకులు మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాధురి గార్లకు మా ప్రత్యేకమైన వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్ల జీవిస్తూ పాలేరు నియోజకవర్గ ప్రజల ఆయుష్షును కూడా కలబోసుకుని దీర్ఘాయుమంతులై ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందుకోవాలని ఆ భగవంతుని యొక్క దీవెనలు ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని మరోసారి మీకు మా హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలుఆదర్శ దంపతులగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న వారి జీవిత ప్రయాణానికి మరో మధుర మైలురాయి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ రంగానికే కాకుండా, సామాజిక సేవకు, ప్రజలతో మమేకమై ఉండే ఓ ప్రజానాయకునిగా పేరు పొందిన నాయకులు. ఆయన భార్య ఓ నిరాడంబరమైన వ్యక్తిత్వం కలిగిన మహిళగా, కుటుంబానికి శ్రేయోభిలాషిగా నిలిచారు. ఇలాంటి ఆదర్శ దంపతుల వివాహ జీవితంలో మరో ఆనందకర ఘట్టం వచ్చిన సందర్భంగా, శుభాకాంక్షలు తెలుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.వారి వివాహం జరిగిన నాటి నుండి నేటి దాకా ం ఒకరికొకరు తోడుగా, స్ఫూర్తిగా, జీవితంలో అన్ని ఘట్టాల్ని కలిసి ఎదుర్కొంటూ ఒక మంచి ఆదర్శాన్ని సమాజానికి చూపిస్తున్నారు. వ్యక్తిగత జీవితంలో పరస్పర నమ్మకంతో, పరస్పర గౌరవంతో, ప్రేమతో కూడిన బంధాన్ని వారు కొనసాగిస్తూ, ఇతరులకు కూడా తమ కుటుంబ జీవితాన్ని చూసి ప్రేరణ కలిగేలా చేస్తున్నారు.సేవారంగంలో సప్తపది ప్రయాణంపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి తన భార్యగారి సహకారం, స్ఫూర్తి ఎంతో కీలకంగా నిలిచాయి. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి పరిష్కారాలు చూపడంలో ఆయన చొరవ చూపిన ప్రతిసారి ఆమె మౌనమైన సహకారం వెనుక ఉండేది. ఒక మంచి నాయకుని విజయవంతమైన జీవితానికి వెనుక ఒక గొప్ప మిత్రురాలు, భార్య ఉండాలని చెప్పే మాట వారికి పూర్తిగా వర్తిస్తుంది. కుటుంబం %-% సమాజానికి ఆదర్శంవారి కుటుంబ జీవితం అనేక కుటుంబాలకు స్ఫూర్తిదాయకం. కష్టాల్లో నలిగి ఉన్నవారికి చేయూత ఇవ్వడం, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, విద్య, ఆరోగ్య రంగాల్లో తమవంతు పాత్రను పోషించడం వంటి విషయాల్లో ఈ దంపతులు ఎంతో ముందు వరుసలో నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, ఆయన సహచరికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలాగే అనేక సంవత్సరాలు ఆనందంగా, ఆరోగ్యంగా, ఐక్యంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం. పొంగులేటి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మొగిలిచర్ల సైదులు కరాటే వేణు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి నలబోలు అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి ,వంశీకృష్ణారెడ్డి బీరెల్లి జానకి రెడ్డి సుచిత్ రెడ్డి నిహార్ రెడ్డి కొమ్మినేని విజయబాబువెన్నపూసల సీతారాములు శాఖమూరి రమేష్ కొడాలి గోవింద రావు మరికొందరు తెలియజేశారు.

# ఆపరేషన్ సిందూర్ కు సెల్యూట్

## కెప్టెన్ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి -

కోదాడ : మే 08 (తెలంగాణ పత్రిక )ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యాసమాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.భారత ప్రభుత్వం దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్తాన్ లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో శత్రుసేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు గురువారం మధ్యాహ్నం కోదాడలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియా తో మాట్లాడారు.ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన దైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తుందని ఆయన కొనియాడారు భారత వైమానికదళంలో పనిచేసిన అనుభవం తనకుందని అందులో యుద్ధ విమానాల పైలట్ గా యుద్ధ సమయంలో పని చేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆ అనుభవంతో చెబుతున్నా పాకిస్థాన్ ప్రేరేపిత



ఉగ్గవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా ఎంతో చాక చక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్థాన్ కు సరైన గుణపాఠం నేర్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డివ్యాఖ్యానించారు.

# అధికారులతో జగ్గారెడ్డి సమీక్ష సమావేశం

సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... సంగారెడ్డి ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ మున్సిపల్ అధికారులతో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి లోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఐబి నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రోడ్డు 2.6 కిలోమీటర్లకు రోడ్డు వెడల్పుకు 12 కోట్లు నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అందరూ మాట్లాడుతూ పక్కన ఉన్నటువంటి డబ్బులు గానీ దుకాణాలు గానీ ఏం చేద్దామని ఆలోచన ఒకరికి తోసింది ఒకరు చెప్పండి అని జగ్గారెడ్డి అడగ్గా. రోడ్డు ఉన్నంతవరకు డబ్బాలన్ని తీసేసి రోడ్డును వెడల్పు చేసే కార్యక్రమం మొదలు పెట్టాలని మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు. కొంతమంది ఏమి లేని వారు జీవనం సాగిస్తున్నారు చిన్న డబ్బులు పెట్టుకుని వారి పరిస్థితి ఏందని జగ్గారెడ్డి అడగ్గా. అంటే కొన్నిటిని మాత్రం రోడ్డు వేసేవారు అరకు ఉంచి కొన్నిటను మరి దీనవ్యవస్థలో ఉన్నటువంటి కుటుంబాలకు మినహాయింపు ఇచ్చే ఆలోచన చేయాలని జగ్గారెడ్డి



కోరారు. ఈ యొక్క పనిని ఆర్ అండ్ బి అధికారులు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి అందరూ శరవేగంగా చేసి పని పూర్తి చేయాలని సూచించారు.

# ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు, రథోత్సవం లో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, మే 8 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్లోని రామాలయంలో వద్ద రథోత్సవం లో ఉప్పల్ ఆర్య వైశ్య సంఘం నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ రథోత్సవం ఉప్పల్ సాత్ స్వరూప్ నగర్ లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు కొనసాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో బిక్కుమాల రమేష్ గుప్త, బిక్కుమాల అశోక్ గుప్త, బిక్కుమాల సుధాకర్ గుప్త, బిక్కుమాల దయానంద్ గుప్త, బిక్కుమాల రవి గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్తా, బిక్కుమాల జగన్ గుప్త, బిక్కుమాల సంతోష్ గుప్త , పాలడుగు సంతోష్, దాల్బా రాకేష్, రేణిగుంట కిరణ్, హరి గుప్త, నరేష్ గుప్త, ఉప్పు శంకర్ గుప్తా, శ్రావణ గుప్త, శ్రీకాంత్ గుప్త, మహేష్ గుప్త, మరియు ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి మే 8 ( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజక వర్గం ఝరాసంగం మండల్ ఎల్గోయి గ్రామానికి చెందిన యువ నాయకులు మహ్మద్ హాఫిజ్ వివాహానికి జహీరాబాద్ శాసనసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారికి వివాహ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణరావు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,8 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. రైతు సంక్షేమం కొరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణతి ఫ్యాన్సీ మరియు కంగన్ స్టోర్ ప్రారంభోత్సవం చేసిన గన్నోజు గోవిందమ్మ.



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 8): ప్రణతి ఫ్యాన్సీ అండ్ కంగన్ స్టోర్ ప్రారంభోత్సవం చేసిన విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈరోజు కొలిపాక సత్యవతి నూతనంగా పెట్టినటువంటి ప్రణతి ఫ్యాన్సీ అండ్ కంగల్ స్టోర్ ప్రారంభోత్సవం చేసి వారికి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించారు.ఆ షాపు బాగా దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గన్నోజు గోవిందమ్మ విశ్వబ్రాహ్మణ మహిళ జిల్లా అధ్యక్షురాలు మరియు కరాటే వేణు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాల్గొనడం జరిగింది

## సర్వమత ప్రార్థనలలో పట్టాభి యూత్ సభ్యులు

కల్లూరు మే 8 (తెలంగాణ పత్రిక) : బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు అత్యంత సన్నిహితులు ప్రజా నేత మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు డీ పీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షేమంగా బయటపడిన శుభ సందర్భంలో పట్టాభిరామ్ యూత్ సభ్యులు మండలంలో గల పలు దేవాలయాలలో చర్చిలలో పలు మసీదులలో సర్వమత ప్రార్థనలు జరుపుకున్నారు. అందులో భాగంగా వారు మీడియాతో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు దీవెనల వల్లనే పట్టాభిరామ్ కు భగవంతుడు మంచి ఆయురారోగ్యాన్ని నింపారని వారు తమ ఆనందాన్ని చాటుకున్నారు అంతేకాకుండా మరలా పట్టాభిరామ్ తిరిగి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించడానికి తప్పకుండా వస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పట్టాభిరామ్ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ పత్రిక వార్తకు స్పందన ఒక్కరోజులో సమస్యను పరిష్కరించిన అధికారులు


తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా నిజం
తెలుగు దినపత్రిక

కంపు కొడుతున్న పబ్లిక్ టాయిలెట్స్

కన్నెత్తి చూడని కార్యదర్శి..?!




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 08:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ దుర్వాసన వెదజల్లుతున్నది అందులోకి పోవాలి అనుకుంటే రోగాలు కొని తెచ్చుకోవడమే అంటూ తెలంగాణ పత్రికలో నిన్నటి రోజున వచ్చిన వార్తకు గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ను శుభ్రపరచి అందులో నీటి సౌకర్యం కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన తెలంగాణ పత్రిక రిపోర్టర్ సిరిపురం అంజయ్యను స్థానికులు అభినందిస్తున్నారు

## మృతిని కుటుంబానికి రూపాయిలు ఆర్థిక సహాయం



మంగపేట,మే 08(తెలంగాణ పత్రిక) మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు,బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 41వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రేసు రమేష్, గ్రామ యూత్ అధ్యక్షులు పానుగంటి లవణ్,పార్టీ నాయకులు అంతటి వెంకటేష్, పోగు ఆదినారాయణ, జీగట శ్రీనివాస్, అన్నల వెంకన్న, రాసకొండ వెంకన్న,కుంద్ర వెంకటేశ్వర్ రావు,నైనారాపు కేశవులు, జగటి నర్సయ్య, జీగాట నాగయ్య, తడికల సతీష్, బోగాని కుమార స్వామి, రేసు యాకన్నా, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్ పి ఎల్ క్రికెట్ టోర్నీ, నిర్వాహకులు ఏ గౌతమ్ రెడ్డి, బద్దం శ్రీనివాస్



సోన్ మండల ప్రతినిధి మే 8 ( తెలంగాణ పత్రిక) మాదాపూర్ గ్రామానికి చెందిన స్వర్గీయ మార ఇస్తారి, చిన్నారెడ్డి స్మారకార్థం ప్రతి ఏటా నిర్వహించే ఎస్ పి ఎల్ ( సిద్దిలకుంట ప్రీమియర్ లీగ్ ) క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా కొనసాగింది. చివరకు, మాదాపూర్ గ్రామానికి చెందిన జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 130 పరుగులు చేసింది లక్ష్య చేదనలో సిద్దుల కుంట గ్రామానికి చెందిన జట్టు 70 పరుగులకే ఆల్ అవుట్ అయింది గెలిచిన జట్టుకు 12, వేల రూపాయలు నగదు బహుమతిగా ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 8 వేలు నగదు పురస్కారాన్ని నిర్వాహకులు అందజేసి ఇరు జట్లను ప్రోత్సహించి అభినందించారు.

## కన్నుల పండువగా సీతారామ కళ్యాణం




నంగునూరు, మే 08(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దేవుని నర్మెట గ్రామంలో శ్రీ లక్ష్మణ సమేత సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఆలయ సీతారామ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి, కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రమణాచారి మాట్లాడుతూ సోమవారం వరకు జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం, ఆదివారం బండ్లు తిప్పే కార్యక్రమం ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మోడల్ కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి చే ప్రశంసలు

వనపర్తి జిల్లా పెబ్బేరు 08 మే (తెలంగాణ పత్రిక)తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేర్ విద్యార్థినులు ముగ్గురిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,వనపర్తి డిఐఈఓ ఎర్ర అంజయ్య కలెక్టరేట్ లోని సత్కరించారు. బెట్టుపిసి ద్వితీయ సంవత్సరం ఎం కళ్యాణి 998/1000 బెట్టుపిసి ప్రథమ సంవత్సరం యం.జ్యోతి 434/440, టి.భీమేశ్వరి 433/440 జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు ఈ సన్మానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు, ఉన్నత స్థాయిలో ఉండాలి అంటే అది ఉపాధ్యాయులే కృషి చేయాలి అదేవిధంగా విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు చెప్పినట్టు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. మోడల్ కళాశాల పెబ్బేర్ ప్రిన్సిపాల్ డా. తూర్పింటి.నరేశ్ కుమార్ ,అధ్యాపకులు వేణు,చిన్నగోపాల్,రమేశ్ ,ఫకీరయ్య,గంగాధర్,విజ యలక్ష్మి,మంగమ్మ బుచ్చయ్య,మోసిన్ చిన్నయ్య,నర్సింహులు,విద్యార్థులను అభినందించారు.



## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

# ఎమ్మెల్యే,ఇంచార్జ్ మంత్రులు పెత్తనం...!!!

### -అర్హులైన పేదలందరికీ ఇండ్ల కేటాయించాలి-ఏకపక్ష నిర్ణయాలతో అధికారపార్టీ నాయకులు జోక్యాన్ని నివారించాలి




సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 08 తెలంగాణ పత్రిక : గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని,తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నది.పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసింది.కాంగ్రెస్ పార్టీ, నాయకులు కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్ల ను గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇంచార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారు.ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ,3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని గృహ నిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి,అక్రమ పక్షపాతం చోటు చేసుకొంటున్నాయి.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేకత రావటం,కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12 ను తీసుకొచ్చింది.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టాను సారంగా,ఏకపక్షంగా నిర్ణయాలతో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నది.ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా అవకాశం ఇవ్వకుండా ఇంచార్జ్ మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబంధన పెట్టింది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ పథకంగా కాకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా అమలు చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొంటున్నది.పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల,అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదంతో కేటాయించాలి. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏక పక్షంగా ఎంపిక చేసే ప్రక్రియను రద్దు చేయాలి.ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ధోరణి ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలి. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలి.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న అవినీతి,అవకతవకలను నివారించి,అర్హులైన పేదలందరికీ ఇండ్ల కేటాయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..

## యార.అనిల్ కు ఉత్తమ బ్యాంక్ మేనేజర్ గా రాష్ట్ర స్థాయి అవార్డు

పరకాల నియోజకవర్గం మే 08 (తెలంగాణ పత్రిక): జ్యోతిరావు పూలే ప్రజా భవన్ (ప్రగతి భవన్) హైదరాబాద్లో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క యార.అనిల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంగెం బ్రాంచ్, సెర్ప్ సీఈవో దివ్య దేవ రాజన్,చేతుల మీదుగా ప్రదానం చేయడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్చే లక్ష్యంగా, అందరినీ కోటీశ్వరులుగా చేసే లక్ష్యంగా పనిచేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలకు సభ్యులకు పెద్ద మొత్తంలోని ఇచ్చిన కృషి చేసినందుకు గాను వీరికి రాష్ట్రస్థాయి అవార్డు అందించడం జరిగింది. కార్యక్రమానికి హాజరైన బ్యాంకర్లు, పి ఆర్ ఆర్ డి కార్యదర్శి లోకేష్ కుమార్,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, సెర్ప్ బ్యాంకు లింకేజ్ డైరెక్టర్ నర్సింహారెడ్డి,శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కౌసల్యాదేవి,ఏపిడి రేణుకాదేవి,డిపిఎం అనిత, డిపిఎం వీరవల్లు,ఏపిఎం కిషన్,సీసీలు,వివోఏలు, బ్యాంకు సిబ్బంది, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, గ్రామ సంఘం, మండల సమాఖ్యలు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, అభినందనలు తెలిపారు.



## లైసెన్సుడ్ సర్వేయర్లకు శిక్షణ దరఖాస్తులు ఈ నెల 17 వరకు మీ సేవాకేంద్రాల్లో స్వీకరణ

కామారెడ్డి, మే 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగానికి సహాయపడ టానికి రాష్ట్రంలో దాదాపు 5000 లైసెన్సు పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వార్తా పత్రికలలో నోటిఫికేషన్ జారీచేయబడిందని, ఈ నెల 5 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ గణితంలో 60% మార్కులు సాధించిన వారు, ఐ.టి.ఐ (డ్రాఫ్ట్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్(సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేయబడిన ఇట్టి సర్వేయర్లకు ఈ నెల 26 నుండి జూలై 26 వరకు 50 పని దినాలు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వబడుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,8 (తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో మొట్లపల్లి గ్రామ వాస్తవ్యులు గూడూరి రఘుపతి రెడ్డి –అరుణ దంపతుల కుమారుడు లిగోవర్ధన్ రెడ్డి వెడ్స్ కావ్య రెడ్డి వివాహ వేడుకలు పరకాల లో ఎం ఎస్ రావు గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా మొగుళ్ళ పల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్య. మరియు పెద్ద కోమటి పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గద్దం రాజు గౌడ్. పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మరియు పెద్ద కోమటిపల్లి గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దురిశెట్టి సంపత్ బి సప్న దంపతుల కుమార్తె శరణ్య నూతన ఫల పుష్ప అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య.రాజు ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఎంఆర్ఎస్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం




కోటగిరి తెలంగాణ పత్రిక మే 8. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 47 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నలుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఎమ్. రాహుల్ 537, ఎం.డి. రాఫత్ ఖాన్ 534, ఎం.దీక్షిత్ 516 కరీముల్లా ఖాన్ 515, మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలోని విద్యార్థులు 92% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో కొత్తగా ఐదో తరగతిలో ప్రవేశాల కొరకు అర్జీవున్న జరుగుచున్నాయి పాఠశాలలో చేరే విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించగలరని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ ఖాలీక్ పాత్రికలతో తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి వీరాపురం రామలక్ష్మి తండ్రి దశ దిశాకార్యక్రమంలో పాల్గొన్న వనమా రాఘవేంద్రరావు



సుజాతనగర్ మండలం మే 8 తెలంగాణ పత్రిక:సుజాత నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి %౦% ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణరావు తండ్రి వెంకటేశ్వర్లు దశ దిశా కర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించి కుటుం బాన్ని ఓదార్చిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు కొత్తగూడెం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య కొత్తగూడెం మార్కెట్ మాజీ డైరెక్టర్ బోడ హరి మాజీ ఉర్దూ గర్ చైర్మన్ %౦% అన్వర్ పాషా బొడ్డు పరమేష్ ఉబ్బనపల్లి సురేష్ గోపి పాల్గొన్నారు

## జ్యోతిర్వాసు విద్యాపీఠంలో నేడు కలరిపట్టు ముగింపు కార్యక్రమం

సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి మండలం పసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠంలో కలరిపట్టు శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గురువారం తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరు కానున్నారు. విద్యార్థులు చేస్తున్నటువంటి కలరిపట్టు కార్యక్రమం సంగారెడ్డిలో మొదటిసారిగా నిర్వహించడం జరుగుతుందని అలాంటప్పుడు శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఇలా నేర్చుకోవాలి ఏమి చేయాలి అనే విషయాలపై ప్రోగ్రాం ఉంటుందని వ్యవస్థాపకులు తెలిపారు. ప్రతి విద్యార్థి శిక్షణ పొంది ముగింపు కార్యక్రమం ఉన్నందున పెద్దలు అతిథులు వస్తున్నప్పుడు జిల్లా అధికారులతో వారికి శిక్షణ ఎలా నేర్పించారు అనేది చూస్తారని బ్రహ్మశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గ తెలిపారు. ప్రతి విషయంలోనూ పసల్వాది అలాగే సంగారెడ్డి కలిగినటువంటి విద్యార్థులు ముందంజలో ఉంటున్నారని ఏ పనులు చేపట్టిన మేము చేస్తాము అనే ముందుకు వస్తున్నారు కాబట్టి వారికి శిక్షణ ముగింపు కార్యక్రమం రేపు 6 గంటలకు జరుగుతుందని వారు తెలిపారు.



# ప్రధానిమోధీ నిర్ణయం ప్రశంసనీయం...

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 8. మీడియాతో మాట్లాడుతూ, భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లో గా మూడు ముక్కలైపోతుందన్నారు. ఇప్పటికే నీరు ఆపివేయడంతో ఆహారం కొరత పాకిస్తాన్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆర్థికంగా దిగజారిపోతున్నప్పటికీ శాంతి కోరుకునే భారతదేశంపై ఉగ్రవాదులతో రెచ్చగొట్టిస్తున్న పాకిస్తాన్ పై యుద్ధం జరగాల్సిందేనని. పాకిస్తాన్ టెర్రరిస్టులను పికిలించడం మాత్రమే కాదని, ఆ దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని అన్నారు. పహేల్గాం దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందనీ, మన ప్రధాని నరేంద్ర మోడీ కి అన్ని పార్టీల నుండి పూర్తి మద్దతు ఉందన్నారు. మన దేశ సరిహద్దుల్లో ఉన్న ఎస్ యు 400, మిస్సైల్, విరాట్ వంటి శక్తివంతమైన ఆయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కనీసం ఫ్యూల్ కూడా సరిపోలేని పాకిస్తాన్.. భారత్ ను ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది అన్నారు. 1971లో పాకిస్తాన్ భారత్ యుద్ధంలో రెండు సబ్మెరైన్లు మట్టుపెట్టామన్నారు. అంతకుమించి పది రెట్లు శక్తివంతంగా తయారైన భారత్ అత్యంత టెక్నాలజీ తో కూడిన యుద్ధ విమానాలు, నౌకలు, రాఫెల్స్, ఇంకా సైన్యం, బలం ఉందన్నారు. పాకిస్తాన్ మరొకసారి భారత పై కన్నెత్తి చూడకుండా చేయాలని అన్నారు. .

# సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు స్వాగతం పలికిన నాయకులు

శంషాబాద్ ప్రతినిధి మే 08 తెలంగాణ పత్రిక..పార్టీ కార్యక్రమాల నిమిత్తం తమిళనాడు పర్యటన ముగించుకొని బుధవారం నాడు హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ కు శంషాబాద్ విమానాశ్రయంలో సిపిఐ నాయకులు ఘన స్వాగతం పలికారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగన్న,రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి ఘన స్వాగతం పలికారు.



# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 8 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని గాంధీ చౌక్ ఆవరణలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సొంత పార్టీ పైనే నిరసనలు ధర్నాలు నిర్వహించి రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మెప్పించి ఒప్పించిన ఘనత పొన్నం కి దక్కుతుందని కొనియాడారు ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఆపదలో ఉన్నవారికి అండదండగా నేనున్నా అంటూ వెనువెంటనే స్పందించే మంచి హృదయ స్వభావం గల మహానేత మన పొన్నం అని కొనియాడారు గత నాలుగు రోజుల క్రితం మంగిలి పల్లి నర్సయ్య కూతురు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలపగా వెంటనే పొన్నం స్పందించి ఎల్ఓసి నిధుల నుండి 3,50000:00 వేల రూపాయిలు మంజూరు చేసి వారికి చెక్కుల రూపంలో అందించిన మహనీయులు పొన్నం ప్రభాకర్ అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ గాని ఇతర సహాయ సహకారాలు ఈ మండలం పట్ల వారికున్న ప్రేమానురాగాలు చాలా గొప్పవని అభివర్ణించారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే



మనసున్న మహారాజు మాపొన్నం ప్రభాకర్ తాను ఇంకా మంచి ఉన్నత పదవులు దక్కాలని రానున్న రోజుల్లో అంచలంచలుగా ఎదుగుతు ఆ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా శంకర్ ఏఎంసి డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు గంగిస్వామి, దేశెట్టి రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కే లక్ష్మణ్, కె శ్రీనివాస్, యం భాస్కర్, మహేందర్, కె ప్రవీణ్, ఏ భాస్కర్, పి సురేష్, మాజీ సర్పంచ్, బాలయ్య, సీనియర్ నాయకులు నుశ్రాతుల్లా, యదుల్, జంగం రాజులు, ఆర్ లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, బి ప్రసాద్, టి ప్రవీణ్, మల్లయ్య యాదవ్, ఎల్ నాంపల్లి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సింగర్‌గా గుండెపంగు రమేష్

కోదాడ : మే 08 (తెలంగాణ పత్రిక ) హైదరాబాద్ హరిహర కళాభవన్ లో నిర్వహించిన జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన కళాకారులను సంఘ సేవకులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను ప్రధానం చేశారు.ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు గాయకులు గుండెపంగు రమేష్ కు ఉత్తమ గాయకుడిగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ మాట్లాడుతూ రక్తదాన, నేత్రదాన, ఎయిడ్స్ పై అవగాహన లాంటి పలు సామాజిక అంశాలపై పాడిన పాటలకు గాను నన్ను ఎంపిక చేసిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో రామన్నపేట లో సంబరాలు..

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో బుధవారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఆపరేషన్ సింధూర్ నామకరణంతో ఉగ్రవాదుల స్థావరాలతో పాటు ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యాన్ని అభినందిస్తూ..జాతీయ జెండాలతో ప్రధాన రహదారిపై దేశభక్తిని చాటుకున్నారు....పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో యావత్తు దేశం రగిలిపోయిందని పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతి భారతీయుడు కోరుకున్నట్లే భారత సైన్యం ఉగ్రవాదులను హతం చేసి భారతదేశ సత్తాను మరోసారి చాటిన భారత సైన్యాన్ని అభినందించారు.



# భారత్ - పాకిస్తాన్ యుద్ధంలో భారత్ గెలవాలని బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు...

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల బిజెపి నాయకులు ఈ రోజు ఇండియా పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మన ఇండియా ఆర్మీకి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు యుద్ధంలో విజయం సాధించాలని వరదవెల్లి గ్రామంలోని స్వయంబుగా వెలసిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సారంపల్లి రాజు, జనగం లక్ష్మణ్, ఆవుల లక్ష్మణ్, ఇల్లెందుల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు



# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య..

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 08 (తెలంగాణ పత్రిక): మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన చిన్నవాయి సాయన్న(67) గత కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు. ఈ




క్రమంలో బుధవారం మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని కుటుంబ సభ్యులతో గొడవ పడడంతో కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి వెనకాల గల పశువుల పాకలో రేకుల షెడ్డుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య చిన్నవాయి చిన్నక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

# రాజీవ్ యువశక్తి పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి...

**- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 08 తెలంగాణ పత్రిక : ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ యువతకు ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్ యువశక్తి సబ్సిడీ పథకాన్ని కి సిబిల్ స్కోర్ నిబంధన విధించడం అన్యాయమని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు.సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం అడ్డగుట్టలోని శ్రామిక భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ పథకాలను అర్హులైన వారికి వర్తింప చేస్తామని గొప్పలు చెప్తూనే మరోవైపు సబ్సిడీ పథకానికి అనేక కొర్రీలు,షరతులు విధిస్తుంది అన్నారు. ఈ పథకానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత దరఖాస్తు చేసుకున్నారని ఇలాంటి తరుణంలో సివిల్ స్కోర్ లాంటి నిబంధనను పెట్టడం ద్వారా చాలామంది యువత ఆశలపై నీళ్లు చల్లడమే కావున



ప్రభుత్వం ఆలోచించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఏలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి యువతకు రాజీవ్ సబ్సిడీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గౌరీ నాగరాజ్,కొండల్,గౌస్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ కార్యక్రమం

నిర్మల్ జిల్లా:- జిల్లా ప్రతినిధి-సాయన్న ) మే 8 తెలంగాణ పత్రిక ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు నిర్మల్ లోని 262 బూత్ అధ్యక్షురాలు స్వరూప రాణి ఆధ్వర్యంలో మహిళలు, కాలనీవాసులు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ అధ్యక్షులు కూనింటి అంజుకుమార్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి, నాయకుల పూంద్రు శ్రీనివాస్ రెడ్డిగారు,మునిగెల శ్రీనివాస్,నూకపల్లి జయకృష్ణా రెడ్డి,ఏళ్లశ్వర్ గంగాధర్ కాలనీ వాసులు,మహిళా నాయకురాళ్ళు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నా



# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- మెట్పల్లి,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

మే 8 (తెలంగాణ పత్రిక)మెట్పల్లి టౌన్ ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు మెట్పల్లి ,కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్






లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా సిరిసిల్ల న్యాయవాదుల సంఘీభావ ర్యాలీ...




సిరిసిల్ల టౌన్ మే 8తెలంగాణ పత్రిక ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణము నుండి గాంధీ చౌక్ వరకు ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులుగా వెళ్లిన అమాయక ప్రజలను పాకిస్తాన్ లష్కరితోయిబా టి ఆర్ ఎఫ్ ఉగ్రవాదులు అన్యాయంగా కాల్చి చంపడం పై సర్వత్ర ఆగ్రహం వెళ్లడైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్రివిధ దళాలతో అలాగే అజిత్ దోవల్ రక్షణ మంత్రి హెూం శాఖ మంత్రి తదితరులతో సమావేశం నిర్వహించారని తెలిపారు. దీని ఫలితంగానే ఆరవ తేదీన పాకిస్తాన్ , పిఓకే లో ఉన్న ఉగ్రవాద టెర్రరిస్ట్ స్థావరాలను మొత్తం తొమ్మిదింటిపై ధ్వంసం చేయడం 100 మందిని మట్టు పెట్టడం జరిగిందన్నారు. భారత్ ను తక్కువగా అంచనా వేయొద్దని అనుకుంటే ఏదైనా చేయగలమనే విషయాన్ని పాకిస్తాన్ కు తెలియజేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ సింధూరం విజయవంతంగా నిర్వహించిన భారత ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ త్రివిధ దళాలకు జిల్లా న్యాయవాదుల సంఘం పక్షాన పూర్తి మద్దతును ఇస్తున్నట్లు వెల్లడించారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తో పాటు కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ భరోసా

మే 8 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కేంద్రం లో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం,కౌన్సిలింగ్,అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు,బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తుంది. భరోసా కేంద్రం ద్వారా సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు,ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ



వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ మరియు భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## ఆర్థిక సహాయం 20,000 వెయ్యిల రూపాయలు అందించిన యువకులు

కొడిమ్యాల మే 08.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబం యజమాని అయిన కళ్ళేపెల్లి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించారు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి స్థానిక యువకులు మిత్రులు అందరూ కలిసి తలో ఇంత డబ్బులు జమ చేసిన ఇరవై వేల రూపాయలను(20,000/-) మృతుడు చంద్రయ్య చిన్న కూతురి పేరు మీద జమ చేసిన డబ్బులని పోస్టు ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్ చేసి అకౌంట్ పాస్ బుక్ ని వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్. చిరంజీవి ,అజయ్ ,శంకర్ సురేశ్ ,సతీష్,తదితరులు పాల్గొనడం జరిగింది



## గుర్తు తెలియని కోడె ప్రాణాలు కాపాడిన రాజన్న కోవెల కు చెందిన గోశాల సిబ్బంది

వేములవాడ, మే,8, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని పార్వతీపురం ధర్మశాల వెనుక గల విఐపి రోడ్డు నందు దిక్కుతోచని స్థితిలో ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న గుర్తు తెలియని కోడెను అటు వైపుగా వెళుతున్న ఆలయ సిబ్బంది గుర్తించి, త్వరితగతిన స్పందించి దేవాలయ గోశాల కు సంబంధించిన అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ తరుణ్ ఆధ్వర్యంలో కోడెకు చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడటం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కోడెమొక్కు రూపేనా సమర్పించడానికి పాలు మరిచిన కోడెలను, జెర్సీ జాతికి సంబంధించినవి కాని కోడెలను, ఎటువంటి అంగవైకల్యం లేని కోడెలను, ఆరోగ్యంగా ఉండే కోడెలను మాత్రమే సమర్పించగలరని, సుదూర ప్రాంతాల నుంచి కోడెలను వాహనాలలో తీసుకువచ్చే సమయంలో కోడెలకు దెబ్బలు తాకకుండా ఉండేలా, ఆలయ గోశాల నుండి కోడెను తీసుకొని నేరుగా స్వామివారికి సమర్పించు



మొక్కు తీర్చుకొనుటకు,నిజ కోడె,పేరు తో దేవాలయము నందు కోడె మొక్కు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకొనగలరని తెలియజేయనైనది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ ప్రతినిధి మే 08 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన పులిజాల సుధాకర్ గౌడ్ కుమార్తె వర్షని గౌడ్,మురళి గౌడ్ గార్ల వివాహ వేడుకకు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను మహేందర్ రెడ్డి, అనే గౌని శ్రీకాంత్ గౌడ్, చంద్రారెడ్డి, ఆర్ గణేష్ గుప్తా, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు

కొండపాక, మే 08, (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఉద్యమకారులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజును పురస్కరించుకుని కొండపాక మండల పరిధిలోని దుద్దెడ వెలికట్ట క్రాస్ రోడ్డులో మండల అధ్యకులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించి మంత్రి పొన్నంపై ఉన్న తమ అభిమానాన్ని ప్రేమను చాటారు. కేక్ కట్ చేసిన అనంతరం కేకును ఒకరికి ఒకరు తినిపించుకొని మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసరి లింగారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను నిండు నూరేళ్ల చల్లగా జీవించి జరుపుకోవాలని ఆకాంక్షించారు.



భగవంతుడు వారికి తెలంగాణ రాష్ట్రంతో పాటు సిద్దిపేట జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక శబ్ద కాలుష్యం చేసే బుల్లెట్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో తొక్కించిన పోలీసులు

మే 8 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం కొంతమంది బుల్లెట్ వాహనదారులు అత్యధికమైన శబ్ద కాలుష్యం కలిగించే సైలెన్సర్లను బండికి బిగించుకొని విపరీతమైన సౌండ్ తో మిగతా వాహనదారులకూ చుక్కలు చూపిస్తున్నరు.దీంతో ఇతర వాహనదారుల అటెన్షన్ డైవర్ట్ అయ్యి ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ తరహా చర్యలకు పాల్పడే వారికి జగిత్యాల పోలీసులు గుబ గుయ్యిమనేలా షాకిచ్చారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 130 బుల్లెట్ సైలెన్సర్లను రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు.ప్రత్యేక సైలెన్సర్ లను అమర్చిన బుల్లెట్ వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ అన్నారు.






## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన రవీందర్ గౌడ్

కొండపాక, మే 8, (తెలంగాణ పత్రిక):కొండపాక మండలం జప్తినాచారం గ్రామానికి చెందిన చింతల నారాయణ గౌడ్ కు రూ.40 వేలు సీఎం సహాయనిధి చెక్ ను గురువారం ఐఎన్టీయుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని, అలాగే పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి మంజూరు కావడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొండపాక కొమ్ము విజయ్ కుమార్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చయ తాంబూలాల వేడుకలలో పాల్గొన్న మట్టా దయానంద్

తల్లాడ, మే 08 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోర్ల వీరయ్య స్వామి అలివేలు దంపతుల కుమార్తె జయశ్రీ వెడ్స్ అనిల్ నిశ్చయ తాంబూలాల వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని కాబోయే నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు, కళ్యాణపు వెంకటయ్య గణేశుల రవి, రాయల రాము తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డా నరసింహారావుకి నివాళులు అర్పించిన మట్టా దయానంద్

తల్లాడ, మే 08 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం వెంగన్నపేట (గూడూరు) వాస్తవ్యులు దొడ్డా నరసింహారావు దశదిన కార్యక్రమం వారి స్వగృహం గూడూరు గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, దోమ ఆనందబాబు, దీవెల రామకృష్ణ, ప్రభాకర్ రావు, గణేశుల రవి, వెంకటయ్య, భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తల్లీ ,తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగాఉంటుంది...





**- పిల్లలు ఏదైనా సమస్య ఉంటే 1098 కువెంటనే ఫోన్ చేయాలి**

**- స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి, తండ్రి లేని పిల్లలు వారి సంరక్షకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 08 ( తెలంగాణ పత్రిక) జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగాఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సం రక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు.పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు సుజాతనగర్ మండల అధ్యక్షుడిగా గుగులోత్ జగన్ ఎన్నిక

సుజాతనగర్ మండలం మే 8 (తెలంగాణ పత్రిక) సిఐటియు సుజాతనగర్ మండల నూతన రథసారధిగా గుగులోతు జగన్ గురువారం నాడు సిఐటియు మండల మహాసభ సుజాతనగర్ చింతలపూడి సత్యం ఆఫీసులో కసనబోయిన పద్మ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలో సుజాతనగర్ మండల నూతన కార్యదర్శిగా మంగపేట గ్రామానికి చెందిన గుగులోతు జగన్ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.జగన్ తో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.జగన్ చిన్న వయసు నుంచే వారి కుటుంబం మొత్తం కూడా వామపక్ష ఉద్యమాల కుటుంబం కాబట్టి విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేస్తూ, కాసాని ఐలయ్య గుగులోతు ధర్మ బాటలో నడుస్తూ తన చిన్న వయసు నుంచి వామపక్ష భావజాలాన్ని పునికి పుచ్చుకొని



ఇంజనీర్ విద్యను వదిలిపెట్టి ఉద్యమాల వైపు ఆకర్షితులై ఈరోజున సిఐటియు మండల కార్యదర్శిగా ఎన్నికైనాడు.ఈ సందర్భంగా జగన్ కు సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున, మండల కమిటీ తరఫున పరిశీలకులుగా ఉన్నటువంటి సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ, సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ అభినందనలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైనటువంటి జగన్ మాట్లాడుతూ ఈనెల మే 20 తారీకు జరగబోయే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా జగనన్నారు.కమిటీ సభ్యులుగా వజ్జా నాగమణి, మూడు కాంతారావు ,ఎస్ కే బాబా, సట్టు నరసింహారావు, నర్రా శివరామకృష్ణ ,చింతల శీను , వజ్జా లక్ష్మి ,కమల, మద్దెల ప్రసాద్, పగడాల లక్ష్మణ్ ,సిరిగిరి భాస్కర్, తోళ్ల జయమ్మ, కసనబోయిన పద్మ తదితరులను మహాసభ కమిటీ సభ్యులుగా ఎన్నుకుంది.

# నకిలీ విత్తనాలపై... ప్రత్యేక నిఘా!...

- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ టీముల ఏర్పాటు
- నకిలీ విత్తనాలతో... రైతులను మోసం చేస్తే ఊరుకోం!
- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడి యాక్ట్ అమలు చేస్తాం
- పోలీస్ కమీషనర్ డాక్టర్ బి.అనురాధ,

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 8 (తెలంగాణ పత్రిక):నకిలీ, కల్తీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలను అమ్మే వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని పేర్కొన్నారు. కొంత మంది ధనార్జనే ధ్యేయంగా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల పేరుతో నకిలీ విత్తనాలు రైతులకు అమ్ముతున్నారని చెప్పారు. కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలని చెప్పి రైతులకు విక్రయిస్తున్నాయని అన్నారు. తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన రైతులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విత్తన వ్యాపారులు మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు, నకిలీ, కల్తీ విత్తనాలు విక్రయం, అక్రమ రవాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. పోలీసు అధికారులు అప్రమత్తతో వ్యవహరించి కల్తీ, నకిలీ విత్తన వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రయత్నాలను అరికట్టడంలో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తిస్తాయని అన్నారు. గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరిస్తారని, నకిలీ విత్తనాలను అమ్మితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అనుమానం వచ్చిన విత్తనాల నమూనాలను వెంటనే పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. విత్తన రవాణా వాహనాలనూ ఆకస్మిక తనిఖీ చేస్తామని చెప్పారు. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపైనా, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపైనా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందడానికి, ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల విత్తనాలను మాత్రమే వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు



నిర్వహిస్తామన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, వాటిని రైతులకు అమ్మడానికి ప్రయత్నించినా వెంటనే డయల్ 100 నంబరుకు, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి



నంగునూరు, మే 08(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి గురువారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థిక స్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైంది. సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం మంజూరు కోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ కృషి చేశారు. ఈ మేరకు నంగునూరుకు చెటందిన కీర్తి లక్ష్మికి రూ. 27,500 లు, సిద్దన్నపేట గ్రామానికి చెందిన దేవులపల్లి కనకయ్యకు రూ. 18,500 ల సీఎం సహాయనిధి సాయం చెక్కులు గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, కాంగ్రెస్ నాయకులు అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్ కుమార్, చేర్యాల బాలయ్య, రాగుల కనకయ్య, గోనేపల్లి శివ గౌడ్, పంగ శేఖర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, చాంద్ పాషా, కీర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు సిపిఎం ధర్నా కొనసాగుతుంది...




సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వాలని, పేదలకు వెంటనే కేటాయించాలని నిర్వహించి నారు. ప్రతి పల్లెటూర్లలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అవుతుంటే సంగారెడ్డి పట్టణంలో పేదలకు ఇల్లు ఇవ్వడానికి ఏమి ఇబ్బంది అని వారు ప్రశ్నించారు. ప్రతి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే కేటాయించాలని లేకపోతే కేటాయించే వరకు మేము సమ్మెను కొనసాగిస్తామని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రతి పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడం లేదని ఉన్నవారికి ఇండ్లు శాంక్షన్ చేస్తున్నారని ఇలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే వరకు మా యొక్క సమ్మె కొనసాగుతుందని ర్యాలీలో నిర్వహించిన అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఇలాంటి ర్యాలీలు చాలా పెద్ద ఎత్తున చేసే అవకాశం రాకుండా చూసుకొని పేదవారికి ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

## రైతు వేదిక ఆవరణలో ఉసిరి చెట్లు నాటిన అధికారులు

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

కొడిమ్యాల మే 08.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలం పూడూరు గ్రామం రైతువేదికలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పూడూరు రైతు వేదిక లో నిర్వహించడం జరింగింది.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. భాస్కర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు.కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగ వాడకూడదని సూచించడం జరిగింది. వరి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.డా. శ్రీ లతా ఎ డి ఆర్.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,పొలాస,జగిత్యాల మాట్లాడుతూ రైతులు జనుము ,జీలుగ ,పెసర వంటి పచ్చి రొట్ట పంటలు సాగు చేసి భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది.ఆరుతడి పంటలు అయిన మొక్కజొన్న, కంది పంటలు సాగు చేయాలని, అలాగే పంటమార్పిడి చేసి అధిక దిగుబడులు పొందాలనే అంశం మీద రైతులకు వివరించారు.పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అని అంశాల మీద అవగాహన కల్పించారు.యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం,రశీదు తీసుకోవడం,విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు.డా.రజనీ దేవి ,ఎకనామిక్స్ శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,జగిత్యాల.వారు మాట్లాడుతూ రైతు ఉత్పతి సంఘం (ఎఫ్ పి ఓ)గురించి రైతులకు వివరించారు.వేణు రెడ్డి (రీసెర్చ్ అసోసియేట్ ) మాట్లాడుతూ సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు.మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి మాట్లాడుతూ వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని,కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని వివరించడం జరిగింది. పూడూరు పాక్స్ చైర్మెన్ బండ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాం కి తప్పనిసరిగా ప్రతి రైతు వచ్చి శాస్త్రవేత్తలు మరియు అధికారులు ఇచ్చే సూచనలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్ అనిల్ కుమార్ ఆయిల్ ఫామ్ పంట గురించి, ప్రభుత్వ రాయితీ గూర్చి వివరించడం జరిగింది. ఆ తర్వాత హాజరైన రైతులచే పి జె పి ఏ



యు యూట్యూబ్ ఛానల్ సబ్స్క్రిప్షన్ చేయించడం జరిగింది.ఆదర్శ రైతు కుంభం గోపాలరెడ్డి వరి పంట వెదజల్లు పద్ధతిలో తన సాగు అనుభవాలను పంచుకున్నారు.వెల్మల రామిరెడ్డి వాన కాలములో సాగుకు అనువైన సన్న గింజ వరి రకాలు కావాలని అదే విధంగా యాసంగిలో మొగి పురుగు,అగ్గి తెగులు నివారణలు చేపట్టవలసిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచన మేరకే పురుగు, తెగుళ్ళు మందులను వాడాలని తోటి రైతులకు సూచించారు.చివరగా రైతు వేదిక ఆవరణలో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవోలు యు.రాజేష్ , శ్రీలత , గ్రీష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎస్వీఎస్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఘన ప్రారంభం

### భారీ రాష్ట్ర నీటిపారుదల - పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ : మే 08 (తెలంగాణ పత్రిక )కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్నగర్ రోడ్ లో గల హైవే ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మల్టీ సూపర్ స్పెషాలిటీ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా భారీ రాష్ట్ర నీటిపారుదల%డ% పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించి. మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్య తరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్. శివ ప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు సంబంధించి క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి విభాగానికి అనుభవిజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు. అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్వీఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, మాజీ



మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు, కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడి పీఠం ఎవరిని వరిస్తుందో...?

- మండల నాయకులలో టెన్షన్ ...టెన్షన్...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 8రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుని ఎన్నిక ఎందుకు ఆలస్యం అవుతుందో బిజెపి మండల అధ్యక్ష పదవి ఎవరికి వరిస్తోందో అధ్యక్షుని పదవి రేసు పోటీలో 14 మంది ఉండగా అందులో నుండి ముగ్గురి పేర్లు బిజెపి రాష్ట్ర పార్టీకి పంపినట్లు సమాచారం ఇందులో గతంలో జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి 6550 ఓట్లు సాధించిన గడ్డమీది ప్రసాద్ రెడ్డికి ఇచ్చే అవకాశం ఉంటుందని అలాగే పార్టీలో మొదటి నుంచి పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ కార్యకలాపాలలో ముందుండి పనిచేస్తున్న నాయకులు కోడే రమేష్ మద్దుల రాజిరెడ్డి. దోమకొండ కృష్ణకాంత్. దేవసాని కృష్ణ. కోటయ్యగారి రాజేందర్ రెడ్డి తోపాటు ఇంకా కొంతమంది ఆశావాహులు ఉన్నట్లు తెలుస్తోంది గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేసే వారికి ఇవ్వాలని గంభీరావుపేట మండల యువకులు యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పార్టీ కోసం పనిచేసే తమనీ పార్టీ గుర్తిస్తుందని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది దాదాపు అన్ని మండలాల్లో ప్రకటించగా గంభీరావుపేట మాత్రం ఎందుకు ప్రకటించలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు

## మిస్ వరల్డ్ రాక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 08మిస్ వరల్డ్ రాక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవాదాయ శాఖ సంచాలకులు,యాదగిరిగుట్ట కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జిల్లాలో ప్రపంచ సుందరి మణులు పర్యటిస్తున్నందున సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ సంచాలకులు యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్రావు, డిసిపి ఆకాంక్ష్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు.ఈ పోటీల్లో ప్రపంచ సుందరీమణులు పర్యాటక ప్రాంతాల సందర్శన, పర్యాటక ప్రాంతాల సందర్శన ను పురస్కరించుకొని ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.తెలంగాణలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగి ఆధ్యాత్మికతను సంతరించుకున్న యాదగిరిగుట్ట, ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో వారి గుర్తింపు పొందిన పోచంపల్లి లలో ఏర్పాట్లు పట్టిష్టంగా చేపట్టాలన్నారు.యాదగిరిగుట్ట ను ఆర్చిలతో,స్వాగత తోరణాలు తో ఆయా మార్గాలను అందంగా తీర్చిదిద్దాలని విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.చేనేత వస్త్ర సాంప్రదాయానికి వేదికగా నిలిచిన పోచంపల్లి సాంస్కృతికి సాంప్రదాయాలకు పుట్టిల్లు అని, ఏమాత్రం లోటు రాకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ముందుగా మిస్ వరల్డ్ పర్యటించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆయా ప్రాంతాలను అందంగా తీర్చిదిద్దాలన్నారు.పోలీస్ శాఖ అధికారులు మాక్ డ్రిల్ చేపట్టాలని సూచించారు.నీటి ఇబ్బందులు తలెత్తరాదని మున్సిపల్ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, మరమ్మతులు చేపట్టాలన్నారు.యాదగిరిగుట్టలో ఎగ్జిట్, ఎంట్రన్స్ వాటిపై ప్రధాన దృష్టి పెట్టాలని, ఎక్కడా లోటుపాట్లు జరగరాదన్నారు.సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాటరీ వాహనాలు కూడా అందుబాటులో ఉండాలన్నారు.సిబ్బందికి కేటాయించిన విధులు నిర్వహించే విధంగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.సీసీ కెమెరాలు పనిచేసే విధంగా పర్యవేక్షించాలన్నారు.రోప్ తో పోలీస్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని పర్యటన ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ పర్యటనలో గుర్తింపు పొందిన ప్రాంతాలలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని,ముందస్తుగా జెసిబి సిద్ధం చేసుకోవాలని, చెత్తాచెదారం తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన తక్షణ చర్యలు తీసుకునేల సిబ్బంది అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు.విద్యుత్ శాఖ,ఫైర్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని యాదగిరిగుట్ట పోచంపల్లి లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలన్నారు.మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు.పర్యటన యావత్తు విజయవంతంగా నిర్వహించేలా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి,భువనగిరి,చౌటుప్పల ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి భువనగిరి, చౌటుప్పల, యాదగిరిగుట్ట ఏసీపీలు, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారికి తిరుప్పావడ సేవ...







**- అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మే 08అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు సుగంధ భరిత పుష్పమాలలను,పట్టు పితాంబరాలను మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తీసుకొని వచ్చి శ్రీ స్వామివారికి తోమాల సేవలో పుష్పమాలలను మరియు మెల్ చాట్ వస్త్ర సేవలో పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం.స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు.ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది.అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు.వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## ఆదర్శ దంపతులకు వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలు



**- బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 08 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజా నాయకుడు,నిరంతరం ప్రజలు కొరకు పరితపించే మా అన్న ఆరోవ వార్డు బోర్డు మాజీ సభ్యుడు విద్యావతి పాండు యాదవ్ 33 వ వివాహవార్షికోత్సవం సందర్భంగా ఆరోవ వార్డ్ తెలంగాణ ఉద్యమ నేతలు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆధ్వర్యంలో పాండు యాదవ్ ఆదర్శ దంపతులను కలిసిశాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో తులసి ప్రకాష్ రావు,చిన్ని కృష్ణ,విశ్వనాథ్, జైరామ్,శ్రీనివాస్ యాదవ్,బచ్చన్ రాజ్ యాదవ్,సిద్ధు,శంకర్,వెంకటేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి,కృష్ణ,హజార్,కె.రమేష్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## వివిధ కేసులలో పట్టుపడ్డ ద్వి చక్ర వాహనాలకు వేలం



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 08 :– బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలం లో గల ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ కేసులలో పట్టుపడ్డ ద్వి చక్ర వాహనాలకు వేలం పాట కలదు . కావున ఆసక్తి కలవారు వేలం నేడు అనగా తేది 09–05–2025 శుక్రవారం రోజున ఉదయం 11:00 గంటలకు పాట లో పాల్గొనగలరని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపినారు.

## ఘనంగా గొంగిడి మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 08డీసీసీబీ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో గురువారం నియోజకవర్గ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు.యాదగిరిగుట్ట లోని తన నివాసంలో గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. అనంతరం శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ,మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్,సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్08 మే( తెలంగాణ పత్రిక)అవకాశం ఉన్న ప్రతి బ్యాంక్ బ్రాంచ్ లోనూ ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఈ ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని, నీటి వనరుల సంరక్షణ భావితరాలకు శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు. ఎస్.బి.ఐ. రుద్రాంపూర్ బ్రాంచ్ లో ఇంకుడు గుంత తవ్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఈశ్వర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, హెచ్.ఆర్. మేనేజర్ రాములు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు...

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 8: : భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం దూదిగాం, సోన్ పెట్ గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనే సమయంలో వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు హితవు పలికారు. దరఖాస్తుల పరిశీలన ఆన్లైన్ నమోదు ప్రక్రియలపై పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా



సేకరిస్తూ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మెండోరా మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. భూ రికార్డులలో పేరు తప్పుగా ఉండడం, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంలో మార్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర వాటికి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన మీదట, జిల్లాలోని మిగితా మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ సంతోష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలను పగడ్బందీగా నిర్వహించాలీ

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు
- ఫేయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ
- జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ పెంచాలి
- ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్

సిరిసిల్ల, మే08,(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్, కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు, విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉతీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్ కు కళాశాలలో జరిగే అడ్మిషన్స్ పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల సాధించిన మెరుగైన ఫలితాలు, మన దగ్గర ఉన్న నాణ్యమైన లెక్చరర్స్ వసతులను వివరిస్తూ అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. కళాశాలల అనుమతులు,



అఫిలేషన్ రెన్యూవల్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమీప రోడ్ల నుంచి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజా మనోహర్ రావు, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా, ఫైర్ శాఖల అధికారులు, ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ రూరల్ రీ కన్స్ట్రక్షన్ పాఠశాలలో వీల్ చైర్ పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 08 :నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్,నిజామాబాద్ ఆధ్వర్యంలో సెరిబ్రల్ పాలసీ దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేశారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షుడు రమణ్ రెడ్డి,జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో మనం ఎంతసేపు మన గురించే ఆలోచిస్తామని, మహా అంటే మన కుటుంబం గురించి ఆలోచిస్తామని,కానీ పక్క వాళ్ళ అవసరాలు మరియు కష్టాల గురించి చాలా తక్కువ మంది ఆలోచించి,వారి కష్టాలకు స్పందించి సేవలందిస్తారని, అలాంటి మహనీయులకు అభినందనలు తెలిపారు. స్నేహ సొసైటీ మరియు రోటరీ క్లబ్ లాంటి సంస్థలు,కష్టాల్లో మరియు ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను,దివ్యాంగులను గుర్తించి వారికి అవసరమైన సేవ చేయడం అభినందనీయం అన్నారు.దివ్యాంగుల పిల్లలకు సేవా భావంతో మరియు అంకితభావంతో, సేవలందిస్తున్న స్నేహ సొసైటీని ఆయన అభినందించారు. నడవడానికి కూడా ఒకరి తోడు అవసరం ఉన్న సెలెబ్రెల్ పాలసీ పిల్లలు సొంతంగా బయటికి కానీ,పాఠశాలకు వెళ్లడానికి అవసరమైన వీల్ చైర్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్,నిజామాబాద్ వారికి ధన్యవాదాలు తెలిపారు.స్నేహ సొసైటీ కి ఎలాంటి అవసరాలు ఉన్న తనను సంప్రదించితే వారికి తన సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పద్మ శ్రీనివాస్ అధ్యక్షుడు రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ మాట్లాడుతూ తాను స్నేహ సొసైటీ సహకారంతో వీల్ చైర్లు అవసరం ఉన్న దివ్యాంగులను గుర్తించి వారికి వీల్ చైర్లను అందించడం జరిగిందని తెలిపారు.సెలెబ్రెల్ పాల్సి వైకల్యంతో బాధపడుతున్న 8 మంది పాఠశాలల్లో చదువుకునే దివ్యాంగులకు, వీల్ చైర్ లను పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో రోటరీ క్లబ్ ద్వారా స్నేహ సొసైటీలో చదువుకునే దివ్యాంగులకు,సహాయ పరికరాలు అందిస్తామని తెలిపారు.అనంతరం ఎనిమిది మంది సెరెబ్రల్ పాల్సి,దివ్యాంగులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా వీల్ చైర్లను



అందించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటీ కార్యదర్శి,ఎస్. సిద్దయ్య,రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్,నిజామాబాద్ కార్యదర్శి గౌరీ శంకర్,స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, రోటరీ క్లబ్ జేమ్స్ వ్యవస్థాపకుడు రంజిత్ సింగ్ చౌహన్,రొటేరియన్ చంద్రశేఖర్,దివ్యాంగులు వారి తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలందరికీ ప్రభుత్వ హాస్పిటల్ లోనే మెరుగైన వైద్య సదుపాయాలు

- పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన.
- ప్రైవేటు హాస్పిటల్ కు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి.
- ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం
- ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అన్ని సౌకర్యాలు





పెద్దపల్లి, ప్రతినిధి మే 08 ( తెలంగాణా పత్రిక ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందనిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసేందుకు మంజూరు చేయించిన రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి గురువారం రోజున ఆరోగ్య శాఖ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ,శెంకు స్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే 51 కోట్లు మంజూరు చేశారు. పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ పదిహేను నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజుకు సుమారు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారని . ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని.గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేయించుకునే వారని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేశామన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగిందని సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయి గతంలో డెంటల్ కు సంబంధించిన పరికరాలు డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపేమొగ్గు చూపేవారని ప్రస్తుతం డెంటల్ కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు 300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా జరిపామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా ఉన్నాయ్యని.టు డి కో, ఈసీజీ తోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారు అన్నారు. నెలకు సుమారు 200 మంది గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉంటున్నారని ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు , డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్ కే శ్రీధర్ ఆరోగ్య శాఖ అధికారులు కాంట్రాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58 వ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, ప్రతినిధి మే 08 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మ దినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.పి రాజయ్య గౌడ్. ఆధ్వర్యంలో కొలనూరు ప్రభుత్వ హాస్పటల్లో గురువారము రోజున రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణి చేశారు అంతకముందు కేక్ కట్ చేసి,టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన పొన్నం ప్రభాకర్ ని తెలంగాణ ప్రజలు మరువలేరని, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ముందుంటాడని పెప్పర్ స్ప్రే ను సైతం ఎదుర్కొని పోరాడిన యోధుడని అన్నారు. ప్రజల మనిషిగా, ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో ఉండే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దేవుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కొలనూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు దొడ్డి స్వామిపల్లె నవీన్ దొడ్డి సదానందం మహమ్మద్ అఫ్జల్. జిగురు రాజేందర్ జంగంసతీష్ కంది కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు

# కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- ధాన్యం కొనుగోలు, రవాణా అంశాల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, మే08,(తెలంగాణ పత్రిక)కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1 లక్షా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. గంభీర్ రావు పేట్, రుద్రంగి, వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు ఇబ్బందులు వస్తున్నాయని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హామాలీల సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రవాణా వాహనాలు సరఫరా చేయని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దిగుబడి చేసుకొని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ప్రతి మండలంలో అధికారులు చోరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ త్వరగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఎస్మా చట్టం డిఫాల్ట్ రైస్ మిల్లుల, రవాణా కాంట్రాక్టర్ మీద ప్రయోగించాలని, ఎక్కడైనా ఇతర ప్రాంత హామాలీలు అనే సాకుతో పనికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు సరఫరా చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ.టి.ఓ. వి.లక్ష్మణ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ పై న్యాయవాదుల హర్షం



వేములవాడ, మే,8, తెలంగాణ పత్రిక. పహల్గాం దాడికి వ్యతిరేకంగా భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పై వేములవాడ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలోని తెలంగాణ చౌక్ నుండి తిప్పాపూర్ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. జై జవాన్ జై ఆపరేషన్ సింధూర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి మాట్లాడుతూ పాక్ తీవ్రవాదుల పై భారత ఆర్మీ చేసిన దాడికి సంఘీభావం తెలిపారు అని అన్నారు ఆక్రమిత కాశ్మీర్ ను భారత్ స్వాధీనం చేసుకోవాలని మా న్యాయవాదుల మద్దతు ఉంటుందని అన్నారు.

# వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను పరిశీలించి వాలీబాల్స్ పంపిణీ...

- మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిత పరంజ్యోతి, కే రవీందర్ చారి...

వెల్దుర్తి, ఏప్రిల్ 08, (తెలంగాణ పత్రిక):మెదక్జిల్లావ్యాప్తంగా వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిత పరంజ్యోతి కే రవీందర్ చారి లు హర్షం వ్యక్తం చేశారు గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నేషనల్ రెఫరీ మహేందర్ గౌడ్ నిర్వహిస్తున్నటువంటి వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి వాలీబాల్స్ వితరణ చేశారు ఈ సందర్భంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఐయిత పరంజ్యోతి మాట్లాడుతూ... ముఖ్యంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి దామోదర్ రెడ్డి మార్ర్యాల ప్రాంతాలను గుర్తించి వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాలను కేటాయించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు విద్యార్థులు క్రీడాకారులు మొబైల్ ఫోన్స్ వాడకుండా క్రీడలపైన మక్కువ పెంచుకొని క్రీడా నైపుణ్యా మెలుకువలను సీనియర్ క్రీడాకారులచే నేర్చుకోవాలని సూచించారు చిన్నారులు వేసవి సెలవులు రావడంతో చెరువులు కుంటలలోకి సిమ్మింగ్ నేర్చుకోవడానికి వెళ్లి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు సిమ్మింగ్ నేర్చుకోవలనుకుంటే నిపుణుల పర్యవేక్షణలో నేర్చుకోవాలని సూచించారు మొబైల్స్ ఫోన్లకు బానిసలు కాకుండా చెడు వ్యసనాలకు వెళ్లకుండా క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు రానున్న తరానికి బావి భారత పౌరులుగా బాటలు వేసే విద్యార్థులుగా ఉన్నత చదువులతో పాటు క్రీడలు కూడా అంతే అవసరమని తెలిపారు శారీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలంటే క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర కోచ్ సంగారెడ్డి జిల్లా సెక్రెటరీ ఏ కృష్ణ, కోశాధికారి జిన్నారం మైపాల్ రెడ్డి, ఉపాధ్యాయురాలు అర్చన, సీనియర్ క్రీడాకారులు హరీష్, చాకలి ఆంజనేయులు, సల్మాన్, అనిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..



- దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ -

కోదాడ : మే 08 (తెలంగాణ పత్రిక ) శివపార్వతుల దీవెనలతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. చిలుకూరు మండలంలో పోలేని గూడెం గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఆలయాలు నిర్మించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన ప్రజలందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో ప్రజలు తండోపతండాలుగా ఆలయాల జరిగే ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. గ్రామం అంతా హర హర మహాదేవ శంభో శంకర అనే కీర్తనలతో మార్మోగి పోయాయి. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, చిలుకూరు మండల నాయకులు తాళ్లూరు శ్రీనివాస్, నాయకులు రాఘవేంద్ర, స్థానిక నాయకుడు బెల్లంకొండ ఆంజనేయులు, పోలేని గూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ...

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు పరీక్ష నిర్వహణ
- 2136 మంది అభ్యర్థుల కోసం 7 పరీక్ష కేంద్రాలు సిద్ధం
- టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



సిరిసిల్ల, మే-08(తెలంగాణ పత్రిక )జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమిత్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ చంద్రయ్య,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్, ఆర్.టి.సి, విద్యా, మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ హిందూ మహాసంఘ్ లో మద్దిశెట్టికి అదనపు బాధ్యతలు మూడు రాష్ట్రాల ఇంచార్జ్ గా మద్దిశెట్టి

సత్తుపల్లి, మే 08 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులుగా ఉన్న మద్దిశెట్టి సామేలు ని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఇంచార్జ్ గా నియమిస్తూ జాతీయ కో-ఆర్డినేటర్ మహంత్ ముఖేష్ నాథ్, జాతీయ ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఠాకూర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాధ్యతలు ఇచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విహెచ్ఎమ్ జాతీయ అధ్యక్షులు యోగి ఆదిత్యనాథ్ కి, మహంత్ ముకేష్ నాథ్ కి, లక్ష్మి ఠాకూర్ లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**

నర్సంపేట మే 08 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణంలో ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి వారు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పై సోషల్ మీడియాలో ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్ట్ దుర్మార్గం అని సుజాత తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఆపరేషన్ సింధూర్ పై యావత్ ప్రపంచమంతా భారత్ కు మద్దతు ఇస్తుంటే సుజాతలాంటి కొంతమంది అర్బన్ నక్సల్స్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదు?ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం తెలిపింది.కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా?సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే మౌనమేల?సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతాం.ఒక మహిళగా ఉండి మహిళలు చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్ ను ఎగతాళి చేయడం దుర్మార్గం దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా



ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులహో నియంత్రణ చట్టం అమలు చేయాలి...

**- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు..**

**- జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 8: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ పట్టణంలోనీ మంకమ్మ తోటలోని జిల్లా కార్యాలయంలో ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో రోజురోజుకి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు కనీసం అనుమతులు[illegible]కుండా పుట్టగొడుగుల్లా పుట్టుక వస్తున్నా జిల్లా అధికారికి పర్మిషన్ లేని పాఠశాలలు కళ్లకు కనపడటం లేదా అని ప్రశ్నించారు, లేక కమిషన్లకు కక్కుతి పడే ఆఫీసుకే పరిమితం అయ్యారా అని ప్రశ్నించారు.కరీంనగర్ పట్టణంలో ఎలైట్, పబ్లిక్ స్కూల్, మాస్టర్ మైండ్, అలాగే సీబిఎస్ పేరుతో అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి ఉంది . తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి పర్మిషన్ లేని పాఠశాలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఫీజులు నియంత్రణ చట్టం లేకపోవడం వలన విచ్చలవిడిగా లక్షల ఫీజులు విద్యార్థుల దగ్గర నుండి వసూలు




చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది కావున తక్షణమే ఫీజులు నియంత్రణ చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.[illegible]నియెడల రానున్న రోజుల్లో పర్మిషన్ లేని పాఠశాలలపై దాడులు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాశ్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ , రక్షక్, నాయకులు అక్షయ్, ఆంజనేయులు, విష్ణు, రాజేష్ తదితులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించనున్న గోదాములకు శంకుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం మే 08 (తెలంగాణ పత్రిక) పిఎసిఎస్ పెంచికలపేట ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలో రూ 90 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాములకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ,శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,సహకార సంఘాల ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.సన్న రకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుండడంతో యాసంగి సీజన్‌లో కూడా సన్నరకం వరి సాగు పెరిగింది అని అన్నారు.రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు.రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయని, కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గోదాంలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ భోర్కడే

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 08, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అసంపూర్ణంగా ఉన్న పనులను తక్షణమే పునఃప్రారంభించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాలని కమిషనర్ ని కోరారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి, పార్కుల నిర్వహణ, రోడ్ల మరమ్మతులు వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు మెరుగుపరచడంలో సమన్వయంతో పనిచేయాలని కోరుతూ, అభివృద్ధి పట్ల సంకల్పంతో ముందుకెళ్లే





దిశగా కమిషనర్ గారితో పరస్పర సహకారం కొనసాగించాలని పేర్కొన్నారు..

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన...

నల్లబెల్లి మే 08 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం కొండై లపల్లె గ్రామం కొలగని రామారావు ఆయిల్ పామ్ తోటను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అల్లకొండ జ్యోతి ఉద్యాన శాఖ అధికారిని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయిల్ పాం తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులు నాటడం వలన కలిగే లాభాలు ఎరువుల యజమాన్యం నీటి యజమాన్యం గెలల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి వివరించారు రైతుల బాధలు అడిగి తెలుసుకున్నారు డ్రిప్పు విధానం చెట్లు అమర్చడం నీటిని పెట్టే విధానం గురించి చెప్పారు త్వరలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు ఆయిల్ పామ్ పంటలతో అధిక దిగుబడి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిని ఏ జ్యోతి ఆయిల్ పంప్ ఫీల్డ్ ఆఫీసర్ వీ కరుణాకర్ రైతులు రామారావు డ్రిప్పు



ప్రతినిధి చిరంజీవి వీరారెడ్డి లింగారెడ్డి ముత్తారెడ్డి ప్రభాకర్ పెంతలవి రాజిరెడ్డి గోపు రాజన్న తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రులతో చర్చించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా...





సత్తుపల్లి, మే 08 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు లను ఖమ్మం కలెక్టరేట్ లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలుసుకుని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, పలు సమస్యలు పై వివరించి, వినతిపత్రం ను అందజేశారు. ముఖ్యం గా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తో కల్లూరు, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రులలో లో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలో సత్తుపల్లి పట్టణం లో ప్రారంభించనున్న సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా అధికారులు, సహచర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ విఫలం....

**- ఎమ్మెల్యే రామారావు పటేల్**

**- లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 08 (తెలంగాణ పత్రిక): ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఎద్దేవా చేశారు. గురువారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం నుంచి మంజూరైన 37 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనలో భాగంగా ప్రతి అర్హులైన కుటుంబానికి అండగా నిలిచేందుకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. పేద కుటుంబాల కుమార్తెల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతున్నాయని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పెళ్లయిన ప్రతి



ఆడపడుచుకూ తులం బంగారం అందజేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన ప్రజల తరఫున పోరాడటానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మోతీరామ్, ఎంపీడీవో వెంకట రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు బొడికె సాయన్న,మండల సీనియర్ నాయకులు మెండె శ్రీధర్, చిన్నారావు, శంకర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పరిపాలన సౌలభ్యం కోసం పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ





భద్రాద్రి కొత్తగూడెం క్రై మే 08 (తెలంగాణ పత్రిక) భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డాక్టర్ మర్రి జనారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార హక్కు మరియు గ్రామ సభ కోసం సామర్థ్య నిర్మాణ కేంద్రం( సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ భాగస్వామ్యంతో ప్రాంతీయ శిక్షణ కేంద్రం ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మొదలైంది.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 ప్రకారం గ్రామ సభ యొక్క పాత్ర, మెరుగైన స్థానిక పాలన కోసం ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలనను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం మరియు స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహించడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక బృందాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయంతో గ్రామ సభలను బలోపేతం చేయడం, మహిళా-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం, మహిళా సాధికారత మరియు బాలల సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన చట్టాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడింది.మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా మరియు శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చంద్రమౌళి జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ చిత్తశుద్ధితో శిక్షణ కార్యక్రమం పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్తు వైర్లు తగిలి ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి దగ్ధం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 08రాజాపేట మండలం బొందుగుల గ్రామ శివారులో గురువారం ట్రాక్టర్ పై తరలిస్తున్న గడ్డి విద్యుత్ వైర్లు తగిలి దగ్ధమైంది. బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామం నుండి తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామం చెందిన రైతులు పశువుల కోసం గడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ పై తరలిస్తుండగా బొందుగుల సమీపంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి ఒకసారిగా మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో డ్రైవర్, పాడి రైతులు తప్పించుకోగా అందులో ఒకరికి చేయి కాలింది. గంటకు పైగా ఆదారి వెంట రాకపోకలు నిలిచిపోయాయి.డ్రైవర్ చాకచక్యంతో సమీపంలో కోతకు సిద్ధంగా ఉన్న మూడు ఎకరాల వరి పంటకు ఎలాంటి నష్టం జరగలేదు. విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతుండడంతో ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ చెబుతున్నాడు. ట్రాక్టర్ దగ్ధం కాకుండా గడ్డిమోపులను కింద పడేలా చర్యలు తీసుకున్నారు. బాధిత పాడి రైతులకు ఆర్థిక సాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# నకిరేకల్‌లో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ప్రారంభం

- నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించడమే కాంగ్రెసు ప్రభుత్వ ధ్యేయం
- 58 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- పెండింగ్లో ఉన్న భూ సమస్యలు సత్వరమే పరిష్కారం-ఎమ్మెల్యే వేముల వీరేశం
- కాంగ్రెస్ హయాంలో సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు-ఎమ్మెల్సీ శంకర్ నాయక్










**తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 8:** రాబోయే 4 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదవారికి కట్టించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అయన నల్గొండ జిల్లా ,నకిరేకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదవాడు బలోపేతం అయ్యేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఇల్లు లేని, కనీసం గోడ కూడా కట్టుకోలేని వారికి మొదటి విడతలో ఇండ్లను కేటాయిస్తున్నామని చెప్పారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో విడతలవారీగా అర్హులైన పేదవారందరికీ ఇండ్లు ఇస్తామని, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు ఇవ్వడం జరిగిందని ,ఇంకా 3 విడతలుగా ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదవారందరికీ 20 లక్షల ఇండ్లను 5 లక్షల రూపాయల వ్యయంతో కట్టించి ఇస్తామన్నారు.భూ సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ కానుందని అన్నారు.జూన్ 2 నుండి ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు వచ్చి న్యాయమైన భూ సమస్యలను పరిష్కరించనున్నారని తెలిపారు.భూబారతిలో పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షల ఇరవై ఆరువేల సాదా బైనమాల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి హక్కు లు కల్పించనున్నామన్నారు.భూ భారతి చట్టాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునే విధంగా తీర్చిదిద్దామని, ధరణి కేవలం కొద్ది మందికి మాత్రమే ఉపయోగపడిందని, భూ భారతిలో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ భారతి లో నకిరేకల్ మండలాన్ని పైలెట్ మండలం గా తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం పేదవాడి కోరికలన్ని తుంగలో తొక్కి , వారి స్వార్థం కోసం తాపత్రయపడడం తప్ప ఎలాంటి ఉపయోగపడే పని చేయలేదని, 45 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని,తాము అధికారంలోకి వచ్చాక 650 కోట్లు ఖర్చు చేసి తాత్కాలికంగా తాగునీటి ఏర్పాట్లు చేసి తాగు నీటిని అందిస్తున్నామన్నారు. లక్ష పదివేల కోట్లు ఖర్చు చేసి కాలేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని అన్నారు.గడచిన 15 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో వైద్యంపై 11800 కోట్లు ఖర్చు చేశామని, గత ప్రభుత్వం సంవత్సరానికి 5650 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని తెలిపారు. విద్యలో భాగంగా హాస్టల్స్, పాఠశాలలు కట్టించడమే కాకుండా, 58 నియోజకవర్గాలలో 11600 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఒక్కొక్కటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను కట్టిస్తున్నామన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 80% డైట్ చార్జిలను పెంచామని, 200% కాస్మోటిక్ చార్జీలు పెంచామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు ఎల్ పీజీ కనెక్షన్,రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద పరిమితిని పదిక్షలకు పెంచడం,మహిళలకు ఉచిత బస్సు, ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున సన్న బియ్యం వంటి పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్ మండలానికి నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేశారు.అదేవిధంగా మండలంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో ఒకటి భూ భారతి ,మరొకటి ఇందిరమ్మ ఇండ్లు అని,ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు ఇస్తున్నారన్నారు. అట్లడుగున ఉన్న పేదవారికి ఇల్లు ఇవ్వాలని, అప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. రెండవ విడత మొదటి విడత రానివారందరికీ ఇండ్లు వస్తాయని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి రెండు వందల ఇండ్లకు ఒక గెజిటెడ్ అధికారిని ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిన తర్వాత జాబితా రూపొందించామని, ఆ జాబితాను ఇన్చార్జి మినిస్టర్ ఆమోదంతో లబ్ధిదారులకు ఇస్తున్నామని చెప్పారు. ఇద్దరమ్మ ఇండ్లు అత్యంత పేదవాడికి ఇవ్వడం జరుగుతుందని, నల్గొండ జిల్లాలో 167 మందికి లక్ష రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో మొదటి విడత నిధులు జమ అయ్యాయని, రెండవ విడతన పిల్లర్ల వరకు వచ్చిన వారికి 2 లక్షల రూపాయలు వేయడం జరుగుతుందని, ఇందిరమ్మ బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు అపోహ పడవద్దు అని ,ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో చాలామంది గ్రామకంఠంలో ఇండ్లు నిర్మించుకొని ఏండ్ల తరబడి నివాసం ఉంటున్నామని దరఖాస్తులు వస్తున్నాయని,వారి సమస్య పరిష్కారానికి ఆ విధంగా వారు వాంగ్మూలం ఇస్తే న్యాయమైన వారికి అనుమతి ఇస్తామని, అలాగే యల్ వన్, ఎల్ టు లో పేర్లు రాలేదని సందేహాలు ఉన్నాయని, వాటన్నింటిని తీరుస్తామని తెలిపారు.సమావేశానికి అధ్యక్షత వహించిన నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా కేటాయించాలని, తహసిల్దార్ కార్యాలయం నూతన భవనాన్ని మంజూరు చేయాలని, గతంలో ఎస్ఎల్ బీసీ కోసం తీసుకోన్న భూముల సమస్యను పరిష్కరించాలని, అలాగే ఇనుపాముల గ్రామంలో ఒకే వ్యక్తిపై 50 నుండి 100 ఎకరాలు లెక్కించడం జరిగిందని, దానిని సరిచేయాలని కోరారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పేదలు ఇండ్లు లేక జాగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ,పేదలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరారు. మరో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో 20 సూత్రాల పథకాన్ని తీసుకురావడం జరిగిందని ,సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బలహీన వర్గాలకు మేలు చేసిందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ శంబయ్య మాట్లాడారు. డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## కబ్జా చేసిన గోడను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు



తెలంగాణ పత్రిక మే,8 జగిత్యాల జిల్లా ప్రతినిధి: జగిత్యాల పట్టణంలో గల టిఆర్ నగర్‌లో భూకబ్జా బాగోతం బయటపడింది. వివరాల్లోకి వెళితే టిఆర్‌నగర్ కు చెందిన జగిత్యాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే గా పోటీ చేసినకోటగిరి మోహన్ స్థలంలో టి ఆర్ నగర్ కు చెందిన కొండ వేణు గోపాల్ బాత్ రూమ్ కట్టినాడు దీనికి సంబంధించి కోటగిరి మోహన్ మునిసిపల్ కమీషనర్ కి పిర్యాదు చేసినాడు కోటగిరి మోహన్ ఇచ్చిన పిర్యాదు మేరకు మునిసిపల్ టౌన్ ప్లాన్ అధికారులు కొండ వేణు గోపాల్ కు నోటీసు ఇవ్వడం జరిగింది నోటిసు తీసుకొన్న తరువాత మునిసిపల్ టౌన్ ప్లాన్ అధికారుల దగ్గరికి వెళ్లి కొండ వేణుగోపాల్ కోటగిరి మోహన్ స్థలం 12 ఇంచులు ఉన్నది దానిని జరుపటానికి నాకు కొంచం సమయం కావాలి అని మునిసిపల్ టౌన్ ప్లాన్ అధికారులకు రాత పూర్వకంగా రాసి ఇవ్వడం జరిగింది కొండ వేణుగోపాల్ తరువాత మళ్ళీ కోటగిరి మోహన్ సమయం ఇవ్వమని ఈ విషయాన్ని పెద్ద మనసుల సమక్షంలో, అధికారుల సమక్షంలో మళ్ళీ కొండ వేణు గోపాల్ 20 రోజులు సమయం ఇవ్వండి అని అడగగా సరే అని మళ్ళీ 15-4-2025 రోజున పేపర్ రాయడం జరిగింది ఇట్టి సమయం 5-5-2025 రోజు కి అయిపోయింది.కావున కొండ వేణు గోపాల్ తను చెప్పిన మాటలు తప్పడం తో ఈ రోజు జగిత్యాల మునిసిపల్ అధికారులు పోలీసు సిబ్బంది తో వచ్చి గోడ కూలగొట్టడం జరిగింది.

## ఈ బెదిరింపులను ఉపేక్షిస్తే భారీ ప్రమాదమే!

గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపుకాల్స్ అదేపనిగావస్తూ ఉండటంతో ప్రయాణికులూ,వారి బంధుమిత్రులు,విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్‌ను ఫేక్ కాల్స్‌గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం..అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికుల భద్రతకూ,ప్రాణాలకు సంబంధించినది. ఇలా మన విమాన వ్యవస్థలకు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపించడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే. ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయంలో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి.


## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి - మాధురి గార్లకు

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- తెలంగాణ పత్రిక


## అంతరిక్షంలోకి చైనా మహిళా వ్యోమగామిని

చైనాతమ దేశం తరపున ఓ మహిళా వ్యోమగామిని తొలిసారి అం తరిక్షంలోకి పంపింది. తాజాగా గన్స్‌ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్‌నుంచి షెంఝూ-19 మిషన్‌లోభాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించింది. ఇందుకోసం లాంగ్‌మార్చ్-2ఎఫ్ అనే భారీ రాకెట్‌ను వాడారు. వ్యోమగాముల్లో 34 ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హావూజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హెతో అనుసంధా నమైంది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారు. దీనినుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడి పైకి యాత్రను చేపడ తారు.

ఈ ప్రయోగం విజయవం తమైందని చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ (సీఎంఎస్‌ఏ) ప్రకటించింది. "వీరు వివిధ రంగాలకు చెందిన మొత్తం 86 ప్రయోగాలు నిర్వహిస్తారు. మా మిత్రదేశాల వ్యోమగాములకు కూడా శిక్షణ ఇచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయి" అని సీఎం



ఎస్‌ఏ ప్రతినిధి చెప్పారు. ఈ ఏడాది మొత్తం 100అంతరిక్ష ప్రయోగాలు చేసి నాసాను వెనక్కినెట్టాల నిచైనా నిర్ణయించింది. విశ్వాన్ని అన్వేషించి అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదగాలని రెండేళ్లక్రితమే ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చా రు.చైనాలో అంతరిక్ష కార్యక్రమాన్ని సైన్యం నిర్వహిస్తోందని కొన్నేళ్లక్రితం ఆరోపణలు వచ్చాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి అనూహ్య స్పందన



కోదాడ : మే 08 (తెలంగాణ పత్రిక )కోదాడ ఆర్టీసీ నిర్వహించిన డైలీ వర్ కార్యక్రమానికి ప్రయాణ క్రమం నుంచి విశేష స్పందన వచ్చిందని డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు తెలిపారు .నేటి డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి 17 మంది ప్రయాణికుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చిందని వారిలో ఎక్కువ శాతం మంది కరోనా ప్రభావం తర్వాత గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేదు.వాటిని పునరుద్ధించమని కోరారు. అదేవిధంగా బస్సులలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, విజ్ఞాన విహారయాత్ర,పెళ్లిళ్లకు ప్రత్యేక బస్సుల గురించి అడగడం జరిగింది. వాటిపట్ల డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. గ్రామీణ బస్సులకు బస్సు సౌకర్యం పట్ల పై అధికారులతో చర్చించి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

# “బస్తీమే సవాల్”...నిజాలు చెప్పు !రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి కారకులు ఎవరు?

## - ప్రశాంత్ రెడ్డి దమ్ముంటే చర్చకు రా.. మేము సిద్ధం- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 08: ఈ రోజు కమ్మార్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ... నిన్నటి రోజు ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన ఆరోపణలు ఆయన అహంకారానికి రాజకీయ అవివేకానికి నిదర్శనమని, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా చేసి మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన మాట నిజం కాదా అని ప్రశాంత్ రెడ్డి చెప్పాలని ,ప్రశాంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడిన ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప సలహాలు సూచనలు ఇచ్చింది లేదని, బిఆర్ఎస్ హయాంలో అన్ని వ్యవస్థల్ని, ఆర్థిక వ్యవస్థను విచ్చిన్నం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సరి చేస్తూ ముందుకు వెళుతున్న క్రమంలో ప్రశాంత్ రెడ్డికి వత్తాసు పలికే కొందరు ఉద్యోగులతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే ఉద్యోగులకు చాలా చేశాను అనే ఉద్దేశంలో ముఖ్యమంత్రి అలా మాట్లాడడం జరిగిందని, గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులను గేటు ముందర నిల్చోబెడితే ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడు నుండి నాలుగు సార్లు ఉద్యోగులతో చర్చలు జరిపిన మాట వాస్తవం కాదా అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వానికి సానుభూతి ఉంది అని కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల ముఖ్యమంత్రి అలా మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా విచ్చిన్నం అవుతున్న సందర్భంలో పాలకవర్గంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్ హరీష్ రావు ప్రశాంత్ రెడ్డి ఎందుకు బాధ్యత వహించడం లేదు చెప్పాలని ఆయన



అన్నారు. ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే గ్రామాలలో తిరగకుండా చేస్తామని, ప్రశాంత్ రెడ్డికి ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ఏ విషయంలో విఫలమైందో చెప్పాలనుకుంటే చర్చకు వేదిక నిర్ణయించి తెలుపాలని మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. చర్చకు సవాల్ ను స్వీకరించలేని ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడడం సరైనది కాదు అని, ప్రశాంత్ రెడ్డిని ప్రజలు హీనంగా చూసే రోజులు వస్తాయని మానాల మోహన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో రాజ భోగాలు అనుభవించిన ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు గ్రామాలలోకి వెళితే ఎవరూ పట్టించుకోవడం లేదని దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని దానిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని ఆయన అన్నారు. ప్రశాంత్ రెడ్డికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే గడిచిన పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలలు మేము చేసిన అభివృద్ధిపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రజావేదిక ఏర్పాటు చేసి బహిరంగ చర్చకు రావాలని ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూచయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదేమ్ గంగాప్రసాద్,కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్,బూచి మల్లయ్య, సుంకేట శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ

## పోస్టర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ.. ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన.. పుస్తకప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం మే 08, (తెలంగాణ పత్రిక)హైదరాబాద్: సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలియజేశారు. అయితే, ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనున్నది. ఈ నేపథ్యంలో అరికెపూడి గాంధీ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని అరికెపూడి గాంధీ అన్నారు. మియాపూర్‌లోని శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా



ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉంది” అని అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం

## - ఆలయం ముందు కేక్ కట్ చేసిన మంత్రి..- భారత సైన్యానికి మద్దతు తెలుపుతూ అభినందనలు..- ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పిలుపు..

చిగురుమామిడి,మే 08(తెలంగాణ పత్రిక):మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు,కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,ప్రజలు మంత్రి పొన్నంకు ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయం ముందు కార్యకర్తల సందడి మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేలా తనకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. దేశ సరిహద్దుల్లో జరుగుతున్న పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు ఎక్కడ కూడా తగ్గకుండా భారత సైన్యం అంతర్గతంగా రక్షించుకుంటూ,సరిహద్దులను కాపాడుకుంటూ,ఎదుటివారికి ప్రవేశం లేకుండా కఠినంగా వ్యవహరిస్తు చర్యలు తీసుకుంటున్న సందర్భంగా వారికి మద్దతుతోపాటు వారికి అభినందనలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం మరింత అంతర్గతంగా పక్క దేశాలతోటి కఠినంగా గట్టిగా ఉంటూ ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆలయ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ



చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాహాశిల్దార్ ముద్దసాని రమేష్, ఆలయ చైర్మన్ చొల్లోటి శంకరయ్య, అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం సుధీర్ చార్యులు,కాంగ్రెస్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,బొలిశెట్టి శివయ్య, ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,చిట్టుమల రవీందర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,ఆలయ కార్యనిర్వాహణ అధికారి బూట్ల కవిత,మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్,కాటం సంపత్ రెడ్డి,పోటు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,ఓరుగంటి భారతీదేవి,పోలు స్వప్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మహమ్మద్ షాబుద్దీన్,అందే మేకల పరశురాములు,పచ్చిమట్ల జగన్,గట్టు ప్రశాంత్,బోయిని వంశీకృష్ణ,ఎనగందుల శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు సుజాతనగర్ మండల అధ్యక్షుడిగా గుగులోత్ జగన్ ఎన్నిక

సుజాతనగర్ మండలం మే 8 (తెలంగాణ పత్రిక)సిఐటియు సుజాతనగర్ మండల నూతన రథసారధిగా గుగులోతు జగన్ ఈరోజు సిఐటియు మండల మహాసభ సుజాతనగర్ చింతలపూడి సత్యం ఆఫీసులో కసనబోయిన పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సుజాతనగర్ మండల నూతన కార్యదర్శిగా మంగపేట గ్రామానికి చెందిన గుగులోతు జగన్ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. జగన్ తో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జగన్ చిన్న వయసు నుంచే వారి కుటుంబం మొత్తం కూడా వామపక్ష ఉద్యమాల కుటుంబం కాబట్టి విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేస్తూ, కాసాని ఐలయ్య గుగులోతు ధర్మ బాటలో నడుస్తూ తన చిన్న వయసు నుంచి వామపక్ష భావజాలాన్ని పునికి పుచ్చుకొని ఇంజనీర్ విద్యను వదిలిపెట్టి ఉద్యమాల వైపు ఆకర్షితులై ఈరోజున సిఐటియు మండల కార్యదర్శిగా ఎన్నికైనాడు. ఈ సందర్భంగా జగన్ కు సీఐటీయూ జిల్లా కమిటీ తరపున, మండల కమిటీ తరపున పరిశీలకులుగా ఉన్నటువంటి సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ, సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైనటువంటి జగన్ మాట్లాడుతూ ఈనెల మే 20 తారీకు జరగబోయే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం తన శక్తి వంచనచేస్తానని ఈ సందర్భంగా జగనన్నారు. కమిటీ సభ్యులుగా వజ్జా నాగమణి, మూడు కాంతారావు ,ఎస్ కే బాబా, సట్టు నరసింహారావు, నర్రా శివరామకృష్ణ ,చింతల శీను , వజ్జా లక్ష్మి ,కమల, మద్దెల ప్రసాద్, పగడాల లక్ష్మణ్ ,సిరిగిరి భాస్కర్, తోళ్ల జయమ్మ, కసనబోయిన పద్మ తదితరులను మహాసభ కమిటీ సభ్యులుగా ఎన్నుకుంది.



# వీరన్నపేట దేవాలయ నిర్మాణానికి 20 బస్తాల సిమెంట్ విరాళంగా అందజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు

కొండుర్గు, మే 08 (తెలంగాణ పత్రిక):జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో నిర్మించబడుతున్న నూతన దేవాలయానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఎదిర రాజు సత్ప్రయోజనంతో 20 బస్తాల సిమెంటును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత ఎదిర రాజు మాట్లాడుతూ



“దేవాలయాల నిర్మాణం ప్రజల ఆధ్యాత్మికతకు అద్దంపట్టే విధంగా ఉంటుంది. ఇది భక్తుల భద్రతా కేంద్రం, గ్రామ సమైక్యతకు చిహ్నం. నేను నా వంతు సహాయంగా 20 బస్తాల సిమెంట్ అందించాను. భవిష్యత్తులో అవసరం అయితే మరింత సహకరించడానికి సిద్ధంగా ఉన్నాను,” అని తెలిపారు. గ్రామస్తులు దేవాలయ నిర్మాణానికి విరాళంగా ముందుకు వచ్చిన ఎదిర రాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ, మరిన్ని ధార్మిక కార్యక్రమాల్లో ఆయన నాయకత్వాన్ని ఆశించుకుంటున్నామని అన్నారు.


# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు...

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, మే 8.వీణవంక మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ.. తెలంగాణ బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు పొన్నం ప్రభాకర్ ని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఎంపీ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత పొన్నం ప్రభాకర్ దని, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆదర్శ స్టేషన్ గా అభివృద్ధి చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ దని,ఎంపీ గా పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించి, పెప్పర్ స్ప్రే కు గురై ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన నాయకుడు పొన్నం ప్రభాకర్ ని తెలిపారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడు పొన్నం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, వడ్డేపల్లి కొమురయ్య, చిన్నాల ఐలయ్య,జున్నుతుల మధుకర్ రెడ్డి, మాదాసు సునీల్,ఒరేం శ్రీనివాస్, కర్ర తిరుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మసాడి చొక్కా రావు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14 న జాతీయ లోక్ అదాలత్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 08:జిల్లా వ్యాప్తంగా జూన్ మాసంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి చేయుతనివ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జి.వి.ఎన్ భరత లక్ష్మీ కోరారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హల్ లో అదనపు జిల్లాజడ్జి హరీష, న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ భాస్కర్ రావు లతో కలిసి బీమా కంపెనీల స్టాడింగ్ కౌన్సిల్స్,అధికారులు,న్యాయవాదులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె ప్రసంగించారు. మోటారు రోడ్డు ప్రమాద నష్ట పరిహార దావాలను లోక్ అదాలత్ లో భీమా కంపెనీలు, న్యాయవాదులు ఒక రాజీ పరిష్కారం దిశగా అడుగులు వేస్తే, న్యాయస్థానాలు సహకరించి, సలహాలిచ్చి నష్టపరిహార దావాలను తుదిరూపం తీసుకోవడానికి చేదోడుగా నిలుస్తామని ఆమె అన్నారు. లోక్ అదాలత్ లో రాజీపద్ధతిన అవార్డులు అందుకున్న దావాలలో భీమా కంపెనీలు త్వరితగతిన నష్టపరిహార డబ్బులను కోర్టులో డిపాజిట్ చేస్తాయని తెలిపారు. అట్టి డబ్బు మోటారు వాహన ప్రమాదంలోని బాధితులకు చేరుతుందని,అది వారి ఆర్థిక అవసరాలకు పనికి వస్తుందని పేర్కొన్నారు. ముందస్తుగా కేసులను పరిష్కరించుకుంటే భీమా సంస్థలకు ఆర్థిక లబ్ధి కూడా చేకూరుతుందని ఆమె తెలిపారు. బాధిత కుటుంబాల ఆర్థిక నిరీక్షణను అంతం చేసిన వారం కాగలమని జిల్లాజడ్జి తెలిపారు. జూన్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను నడిపించేది, నడక చూపించేది న్యాయమూర్థులు,న్యాయవాదులేనని ఆమె అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగ భీమా కంపెనీలు కలిసికట్టుగా వస్తే పరిష్కారం కానిదేముందని ఆమె అభివర్ణించారు.

భీమా కంపెనీల న్యాయవాదులు, నష్టపరిహార దావాలోని న్యాయవాదులు, భీమా కంపెనీల అధికారులు ఒక అంగీకారానికి వస్తే, న్యాయమూర్తులు చేదోడు వాదోడుగా నిలుస్తారని ఆమె వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ భీమా కంపెనీల న్యాయవాదులు మంచికట్ల గోవర్ధన్,ఆనంద్ రెడ్డి, అంకిత, గణేశ్ దేశ్పాండే, ఎం.వి.నరసింహ రావు,వి.భాస్కర్, ఆర్.మోహన్,సదానంద్ గౌడ్, న్యాయవాదులు రఘువీర్ భూపాల్, అల్గోట్ రవీందర్, మహేష్,ముత్యాల కృష్ణారెడ్డి, పిట్లం శ్రీనివాస్ ,ప్రభుత్వ రంగస్థ%శీ%స్థల బీమా కంపెనీలు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లాలూ వంకదోథ్ ,ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ బోదుకం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి లింగేశ్వర దేవాలయ పునర్నిర్మాణ భారీ విరాళం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 08 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గొట్లమిట్ల గ్రామంలోని శ్రీ వర సిద్ధి లింగేశ్వర దేవాలయ పునర్నిర్మాణానికి కాచాపూర్ గ్రామానికి చెందిన కోహెడ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రాచకొండ చక్రధరరావు రూ.5,00,116 (ఐదు లక్షల నూట పదహారు రూపాయల) భారీ విరాళాన్ని అందించారు. రాచకొండ సుగుణా దేవి, రంగారావు కుమారుడు అయిన రాచకొండ చక్రధర రావు ఈ విరాళాన్ని గురువారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. తన తల్లి రాచకొండ సుగుణా దేవి జ్ఞాపకార్థం శ్రీ వరసిద్ధి లింగేశ్వర దేవాలయ పునర్నిర్మాణం కోసం ఈ భారీ విరాళం అందించినట్లు రాచకొండ చక్రధర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ చక్రధరరావుకు ఆలయ కమిటీలో శాశ్వత సభ్యత్వం అందించారు.

## క్రీడా మైదానం కొరకు ప్రభుత్వ భూమిసర్వే నెంబర్ 735, భూమిని పరిశీలించిన ఆర్డీవో మధుసూదన్



గొల్లపల్లి మే 08:(తెలంగాణ పత్రిక) గొల్లపెల్లి మండల కేంద్రంలోని 735 సర్వే ప్రభుత్వ భూమిని కొంత భూమిని క్రీడా మైదానానికి ( మినీ స్టేడియం) కేటాయించాలని కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ విప్ మండలానికి చెందిన క్రీడాకారులు వినతి పత్రం అందజేయగా గురువారము ఆర్డీవో మదు సుదన్, తాసిల్దార్ వరందన్, ఆర్ఐ అనూష,సర్వేయర్ మోకా పైకి వచ్చి సర్వే నెంబర్ 735, ల్యాండ్ నీ పరిశీలించి ప్రభుత్వ భూమి యొక్క హద్దులు ఏర్పాటు చేసి క్రీడా మైదానానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించారు ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ చైర్మన్ పుర పాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్, రేవెల్లి లింగయ్య గౌడ్, బుచ్చిరెడ్డి, జెల్లా అనిల్, రాజ శేఖర్,వినోద్ నవీన్,మాజీ సర్పంచులు కార్యకర్తలు మండల కేంద్రంలోనిక్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా (ఎస్సి కార్పొరేషన్) మాజీ చేర్మెన్ వై నరోత్తం వివాహా వార్షికోత్సవ వేడుకలు



జహీరాబాద్ ప్రతినిధి మే 8 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలోటిఎస్ఎస్ సీసీడీసీ(ఎస్సి కార్పొరేషన్)మాజీ చేర్మెన్ వై నరోత్తం దంపతుల వివాహా వార్షికోత్సవం సందర్భంగా ఈ రోజు పార్టీ నాయకులు యస్ గోపాల్ ఆధ్వర్యంలో నరోత్తం దంపతులతో వివాహా వార్షికోత్సవ కేక్ కట్ చేయించి ఘనంగా వివాహా వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ వేడుకల్లో చెంగల్ జైపాల్ జి కృష్ణ యం జైపాల్ ఎన్ రమేష్ తొగు జాదవ్ పవన్ కుమార్ తదితరులు ఉన్నారు

## నూతన గుడి నిర్మాణం కోసం భూమి పూజ



తెలంగాణ పత్రిక మే 8 దండేపల్లి దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో శ్రీ రామాంజనేయ నూతన గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఆలయ కమిటీ సభ్యులు వారు మాట్లాడుతూ సి జి ఎఫ్ 40 లక్షలు కేటాయించగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అదనంగా 20 లక్షలు కేటాయించగా నంబాల గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వేసవి శిక్షణ శిబిరాలు జోరుగా సాగుతున్నాయి ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులు

వెల్దుర్తి, మే 08, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం జోరుగా సాగుతుంది. గురువారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు డాన్స్ మాస్టర్ నృత్యం నేర్పించారు. వివిధ పాటలపై విద్యార్థులకు డాన్స్ మాస్టర్ నృత్యం నేర్పించారు. సుమారు వందమందికి పైగా విద్యార్థులు ఈ శిక్షణ శిబిరానికి హాజరయ్యారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు



## విద్యా వ్యవస్థను పటిష్టం చేయడమే నా లక్ష్యం

# మాటల్లో కాదు చేతుల్లో చూపిస్తాం

**- రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యాశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే - శాతవాహన విశ్వవిద్యాలయం అకాడమిక్ నూతన భవన నిర్మాణం మరియు ఎంబీఏ భవనానికి అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం**

గోదావరిఖని:మే 8( తెలంగాణ పత్రిక ప్రతినిధి) శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని గోదావరిఖని పీజీ కళాశాల అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయి ఏర్పడింది. దాదాపు రూ. 9.97 కోట్లు విలువైన అకాడమిక్ నూతన భవన నిర్మాణానికి, మరియు రూ. 13.80 లక్షల వ్యయంతో ఎంబీఏ భవనానికి అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి ఈరోజు ఉదయం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, విద్యార్థులకు మంచి వసతులు కల్పించే దిశగా చర్యలు చేపట్టడాన్ని హర్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు విద్యా శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. వారి దూరదృష్టి మరియు విద్యపై ఉన్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా ఈ నిర్మాణాలు నిజం అయ్యాయని అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి చూపుతున్న పట్టుదల విశేషం. ప్రభుత్వ పాఠశాలల రూపుమాపునే మారుస్తూ "మనా ఊరు – మనా బడి", "ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు", "గురుకులాల విస్తరణ", మరియు విశ్వవిద్యాలయాల మౌలిక వసతుల అభివృద్ధి వంటి పథకాలతో విద్యారంగాన్ని పటిష్ఠం చేస్తోంది. నేడు ప్రారంభమైన ఈ నిర్మాణాలు కూడా అదే దిశగా ముందడుగు. విద్యార్థులకు ఆధునిక తరహా తరగతి గదులు,



సాంకేతిక శిక్షణకు అనుకూలమైన వసతులు, మరియు కాలేజీ ప్రాంగణ అభివృద్ధి వంటి కార్యక్రమాలు విద్యా ప్రమాణాల పెంపుకు తోడ్పడనున్నాయి. ఇది గోదావరిఖని ప్రాంత విద్యార్థులకు భవిష్యత్తులో మెరుగైన అవకాశాలను తెరవనుంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్, ప్రిన్సిపల్, అధికారులు,,అధ్యాపకులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అంతటా అభివృద్ధి పట్ల సంతృప్తి, ఆశాభావం కనిపించింది.

## జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో స్టేజి గద్దెకుభూమిపూజచేసిన పూర్వవిద్యార్థులు


మల్లాపూర్ మే 8 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో ని 1999-2000 పదవ తరగతి పూర్వ విద్యార్థుల రజతోత్సవ (25 సంవత్సరాలు) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని కె ఎం ఆర్ గార్డెన్లో కేక్ కట్ చేసి రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్టేజి గద్దె నిర్మాణం చేయాలని 1999-2000 బ్యాచ్ విద్యార్థులందరు నిర్ణయం తీసుకుని వెంటనే ప్రభుత్వ పాఠశాలలో పూర్వ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కొబ్బరి కాయ కొట్టి స్టేజి గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు.. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాత జ్ఞాపకాలు విద్యార్థులు ఉపాధ్యాయులు. నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వుదగిరి రాజం,



జంగం గంగ నర్సయ్య సుంచుల నర్సయ్య,చెర్ల విజయ్ రాజ్, శ్రీ పెరంబుదూరి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు..

## పశు సంవర్తక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భువనగిరి నరేష్ : ఆకస్మితంగా తనిఖీ

గొల్లపల్లి మే 08 (తెలంగాణ పత్రిక) గొల్లపల్లి మండలము లో ని మల్లన్నపేట శంకరరావు పేట గ్రామాల లోని 350 కి పైగా ఉన్న ఆవులు ఏడ్లు గేదెలు దూడల కు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఇప్పటి వరకు గొల్లపల్లి మండలం లోని 20 గ్రామాలలో టీకాల కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది మిగిలిన గ్రామాలలో చేయాల్సి ఉంది ఈ కార్యక్రమం పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేసారు ఆయన డైరీ ఫార్మ్ రైతులకి వేసవిలో పశువులకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పాల దిగుబడి పెరగడానికి పాటించాల్సిన మెలుకువలు రైతులకి సూచించారు ఈకార్యక్రమంలో పశు వైద్యధికారి డాక్టర్ రవీందర్ వస్టాక్ అసిస్టెంట్ రాజశ్రీ సిబ్బంది నర్సయ్య రవీందర్ శ్రీకాంత్ నిశాంత్ రమేష్ పాల్గొన్నారు



## వీర బ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవ వేడుకలు



ఆమనగల్లు ప్రతినిధి మే 8 :తెలంగాణ పత్రిక):శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం ప్రెసిడెంట్ మరియు శ్రీ సత్య సాయి సేవ సమితి మాజీ కన్వీనర్ రాము ఇంట్లో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో విరాట్ విశ్వకర్మ దేవాలయం ప్రెసిడెంట్ రాము ఇంట్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి భజన మండలి ప్రెసిడెంట్ వివేకానంద చారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రాము మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే భజన కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. నారాయణ సేవ నిర్వహిస్తానని అన్నారు. స్వామి వారి భజన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వామి వారి గురించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి భజన మండలి ప్రెసిడెంట్ వివేకానంద చారి, వెంకటేష్, విట్టల్, మల్లారెడ్డి, వెంకటమ్మ, ఉప్పు శ్రీశైలం, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే

# బండారి రాజీరెడ్డి రాజకీయ జీవితం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 8 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ నియోజకవర్గం మొదటి శాసనసభ్యులు బండారి రాజారెడ్డి, ఆయన మరణంతో ఉప్పల్ నియోజకవర్గంలో విషాదఛాయలు, ఆయన మరణం పేద వర్గాలకు తీరని లోటు, పేద ప్రజల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశాడు, ఉప్పల్లో డిగ్రీ ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు ఆయన కృషి అభినందనీయం, ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బండారి రాజిరెడ్డి గురువారం మరణించిన విషయం తెలిసిందే. 1947 లో ఉప్పల్ పరిధి లోని మల్లాపూర్లో ఆయన జన్మించారు. మల్లాపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లో 9వ తరగతి వరకు విద్యాభ్యాసము . కాంగ్రెస్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జీవితాంతం అందులోనే ఉన్నారు. కాప్రా మున్సిపాలిటీ ఛైర్మన్,2012 లో టీటీడీ బోర్డు మెంబర్ గా పనిచేశారు. కైలాసగిరి భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కు చైర్మన్ గా పనిచేశారు, 2009లో ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన తెరాస పార్టీ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదిగిరిరెడ్డిపై 28,183ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ సందర్భంగా సిపిఐ ఏఐటియుసి ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పదిహేను రోజులుగా పోరాటం చేస్తే అప్పటి శాసనసభ్యులుగా ఉన్న బండారి రాజారెడ్డి మా పోరాటానికి స్పందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్



రెడ్డి వద్దకు మమ్మల్ని తీసుకెళ్లి కళాశాల ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందించారని అన్నారు,

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 08) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీరామల వారి ఆలయంలో బోయినిపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలైన యుద్ధం విజయవంతం కావాలని, మన సైనికులకు, దేశ ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకూడదని. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత ప్రధాని మోడీ,కి అలాగే అమిత్ షా కి,భారత త్రివిధ దళాల సైన్యం కు శ్రీరాముల వారి ఆశీస్సులు ఉండాలని రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బోయినిపల్లి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, కిరణ్ రాజూరి, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, చిలుముల రమేష్ ,భూమ్ రెడ్డి, అనిల్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారులి

## రెండోసారి బిజెపి అధ్యక్షుడుగా రాంరెడ్డి నియామకం



ఎల్లారెడ్డి, మే8(తెలంగాణ పత్రిక):సదా శివనగర్ మండల బీజేపీ అధ్యక్ష పదవికి రెండవసారి కుంట రాంరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధిష్టానానికి అయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బాధ్యతగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.

## అంగరంగ వైభవంగా వెంకటరావుపేటలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం.



మల్లాపూర్ మే 08 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో స్వామివారి మండపంలో అర్చన అభిషేకం స్థాపితా దేవతార్చన, స్వామి వారికి శోభాయాత్ర నిత్య హెూమం తీర్థ ప్రసాద వినియోగం తోపాటు జాతర మరియు స్వామివారి కల్యాణము మరియు ఉదయ 11 గంటల నుండి అన్నదాన ప్రసాదన్న వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు యువకులు మహిళా సంఘాల సభ్యులు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

మల్యాల 08 మే తెలంగాణ పత్రిక :మండలంలోని బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద గురువారం రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్, వెల్మ లక్ష్మారెడ్డి, దొంగ ఆనంద రెడ్డి, మ్యాక లక్ష్మణ్, కనకట్ల జలంధర్,శనిగారపు తిరుపతి మ్యాక లక్ష్ కటకం వినయ్, కొండ బత్తిని అనిల్, నేరెళ్ళ సతీష్ రెడ్డి, కంటే అరుణ్ లక్ష్మణ చారి, హరినాథ్, సంత ప్రకాష్ రెడ్డి, కంటే అరుణ్, కోరేపు వెంకటేష్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్ర అందజేత.

గోదావరిఖని:మే8( తెలంగాణ పత్రిక ప్రతినిధి).రామగుండం పట్టణంలో నిస్సహాయ వృద్ధులకు భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ జన్మదినం సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంకొకరి తోడు అవసరం లేకుండా వారి సౌకర్యం కొరకు నడవడానికి చేతి కర్రను అందజేశారు. చేతి కర్రను వృద్ధులకు అందజేయడ%శ%, వృద్ధుల మధ్య జన్మదినాన్ని జరుపుకున్నంత సంతోషంగా ఉందని, లబ్ధిదారులు కళ్ళల్లో ఉన్న ఆనందమే నాకు ఆశీర్వాదం అవుతుందని, రాబోయే రోజుల్లో కూడా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 8 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ కౌన్సిలర్ మహేశ్వరి శ్రీనివాసులు దంపతులకు కుమారుని వివాహమును పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితోపాటు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి రామకృష్ణ పిన్నెంచర్ల మాసన్న గడ్డం భీమన్న మోషన్ మీసాల పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 8 ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ కౌన్సిలర్ మహేశ్వరి శ్రీనివాసులు దంపతులకు కుమారుని వివాహమును పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు వారితోపాటు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి రామకృష్ణ పిన్నెంచర్ల మాసన్న గడ్డం భీమన్న మోషన్ మీసాల పాండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## దుకాణాల బహిరంగ వేలం వెయ్యడం జరిగింది

**- మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి.**



దుబ్బాక ప్రతినిధి, మే08(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ ప్రత్యేక అధికారి జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ గుడి వద్ద గడువు ముగిసిన 2 దుకాణములకు, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో 6 దుకాణములకు, రెండు పడకల గదుల వద్ద 4 దుకాణములకు బహిరంగ వేలం వేయడం జరిగిందని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేలంలో పోచమ్మ గుడి వద్ద గల దుకాణం నంబర్ 4 నకు ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారనీ అందులో భాగంగా డి.కృష్ణవేణి అధిక వేలం పాట పాడి దక్కించుకున్నారని. నెలసరి అద్దె రూపాయలు 7800/- అని కమిషన్ తెలిపారు. షాప్ నంబర్ 3, 8, 9, 10,11,12,13,1,5,7,8 లకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని తదుపరి చర్యల నిమిత్తం ప్రత్యేక అధికారికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.

## పొన్నం ప్రభాకర్ గౌడ్ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 08(తెలంగాణ పత్రిక) :రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి 58 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ రావడం జరిగింది, ఈ రక్తదాన శిబిర కార్యక్రమం హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కాంతాల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ మరియు భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిట్కురి అనిల్ రక్తదానం చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు యూత్ మండల అధ్యక్షులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# పాఠశాలల్లో తప్పనిసరి టాయిలెట్స్ బాత్రూమ్స్ నిర్మించాలి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మే 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ఒక నెల లోపల టాయిలెట్లు నిర్మించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరి టాయిలెట్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మిషన్ భగీరథ, విద్య వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారాలతో గురువారం జిల్లా కలెక్టర్ శంషా సమావేశం నిర్వహించారు. దీనస్థితిలో ఉన్నటువంటి స్కూళ్లను మెరుగుపరిచే విధంగా పనిచేయాలని ఆమె సూచించారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్ బాత్రూమ్స్ నెల లోపల స్కూలు ఓపెన్ ఎప్పటికి అందుబాటులోకి తేవాలని ఆమె సూచించారు. కొన్ని మండలాల్లో అసలు టాయిలెట్లు బాత్రూంలు లేకపోవడం విడ్డూరకరంగా ఉందని అలాంటప్పుడు ఆ యొక్క స్కూళ్లలో పాఠశాలల్లో తొందరగా అయ్యేటట్లు చూడాలని ఆమె అధికారులకు సూచించారు. పాఠశాలల్లో టాయిలెట్స్ కట్టిస్తామని ఎన్నో మార్లు చెప్పినాము కానీ ఇప్పుడు మాత్రం తప్పకుండా కట్టి తీరవాల్సిందేనని ఆమె అధికారులకు గట్టిగా సూచించారు. పాఠశాలల్లో టాయిలెట్స్ లేనిది ఆడపిల్లలు గానీ మగపిల్లలు గానీ ఇబ్బంది పడతారని అలాంటప్పుడు ఉన్నతమైనటువంటి చదువులు చదువుకోవాలని కోరిక విరక్తి పుడుతుందని అలాంటప్పుడు మనము కొన్ని సదుపాయాలు చేస్తే విద్యార్థులు ముందుకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో వంటగది ప్రహరి గోడ నిర్మాణం చేయాలన్నారు. గ్రామాల్లో సిసి రోడ్స్ పూర్తి చేయాలి, గురుకుల పాఠశాల, కళాశాలలో వాటర్ ట్యాంక్ ను శుభ్రంగా ఉంచాలని గురుకుల



విద్యాసంస్థలకు అంగన్వాడి కేంద్రాలకు మిషన్ భగీరథ నీరు తప్పనిసరిగా సరఫరా చేయాలన్నారు. త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలన్నారు. వివిధ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అధికారులు పాఠశాలకు వచ్చినప్పుడు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామపంచాయతీ భవనాలు లేని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు నిర్మించాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల భవనాలు నిర్మించాలన్నారు అంగన్వాడి అధికారులు అంగన్వాడీ కేంద్రంలోనూ సందర్శించి తనిఖీ చేయాలన్నారు. సిడిపిఓలు సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెడ్పి సీఈవో జానకి రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారి సాయిబాబా, పిడి ఆర్డిఏ జ్యోతి వైద్యాధికారిణి గాయత్రీ దేవి, ఏ ఈ డి ఈ లు సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

**-దేశ ప్రజలను చంపడమే ఆపరేషన్ కగార్ లక్ష్యమా?-ఆదివాసీల ప్రాణాలు తీయడమే ప్రజాస్వామ్యమా?- వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టడమే రాజ్యాంగ సూత్రమా?-కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కిరప్పించాలి!- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!-ప్రజాసంఘాల జేపీసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్!**




ఉమ్మడి వరంగల్ జిల్లా మే 08 (తెలంగాణ పత్రిక) మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి వారితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరుపాలని ప్రజా సంఘాల జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వేల కోట్ల విలువచేసే సహజ వనరులను,ఖనిజ సంపదను కార్పోరేట్లకు ధారాదత్తం చేయడం కోసం అమాయక గిరిజనులను చంపుతున్నారని,దేశ ప్రజలను చంపడమే ఆపరేషన్ లక్ష్యమా అని వనరులను కార్పోరేట్లకు దోచిపెట్టడమే రాజ్యాంగ సూత్రమా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నప్పటికీ వారిని ఎన్కౌంటర్ చేయడం తగదని ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కర్రెగుట్టల నుండి కేంద్ర ప్రభుత్వ బలగాలను వెనక్కి రప్పించి మావోయిస్టులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ తెలంగాణ కొమురయ్య, ప్రజాసంఘాల జేఏసీ హనుమకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిర్యాల కుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పల్లెర్ల సతీష్,నల్లా నరసయ్య, పోలేపాక చేరాలు,అక్కెళ్ళి అనిల్, పోలేపాక కుమార్,కందికొండ దామోదర్,నల్లా బాబు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో అమ్మాయిలదే పైచేయి

**- విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి- పదవ తరగతి ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన కలెక్టర్- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 3 గిరిజన అమ్మాయిలు జేఈఈ మెయిన్ కు ఎంపిక- విద్యార్థులు క్రీడలు, వ్యాయామం పట్ల శ్రద్ధ పెట్టి సమతుల్యతను పాటించాలి**



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా ప్రతినిధి మే 08 తెలంగాణ పత్రిక: ఇటీవల వచ్చిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని అందువల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించారని అభినందించారు. ముఖ్యంగా వనపర్తి జిల్లా నుండి అమ్మాయిలు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించడం, అత్యధిక మార్కులు అమ్మాయిలే సంపాదించడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న 3 గిరిజన అమ్మాయిలు జేఈఈ మెయిన్ కు ఎంపిక అయ్యారని వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇప్పుడు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకులనీ మండల విద్యా అధికారులు పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని సూచించారు. విద్యార్థులకు ఇది ప్రారంభం మాత్రమే అని భవిష్యత్తులో చదువుతో పాటు వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటూ చదువుతో పాటు ఆరోగ్యాన్ని సంతులనం పాటించాలని సూచించారు. ఇప్పుడు సన్మానం పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఐ.ఐ.టి, ఎయిమ్స్ లో సీట్లు సాధించే విద్యార్థులకు తన ఇంట్లో భోజనానికి ఆహ్వానిస్తానని అన్నారు. వనపర్తి జిల్లా నుండి ఉత్తమ మార్కులు పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సైతం కలెక్టర్ చేతుల మీదుగా మొత్తం 50 మంది విద్యార్థులకు సన్మానం చేశారు. విద్యార్థులకు మెమెంటో తో పాటు వారి జీవితంలో ఉత్తేజపరిచే విధంగా ఎ.పి. జె కలాం రాసిన ఇగ్నేటెడ్ మైండ్స్ పుస్తకాని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యా అధికారి అబ్దుల్ గని, వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎ.అంజయ్య, ఏ. సి. జి గణేష్, మండల విద్యా అధికారులు, ప్రినిపాల్స్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల్లో కట్టడాలు కూల్చి వేయండి... భూమిని స్వాధీన పరచుకోండి

సదాశివపేట, ఏప్రిల్ 8, (తెలంగాణ పత్రిక ) అక్రమ సంపద అర్జిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి ప్రభుత్వానికి సదాశివపేట ప్రజా ప్రతినిధుల వినతులు అసైన్డ్ భూముల్లో కట్టడాలు నిర్మించడం చట్టవిరుద్ధం అని ప్రభుత్వ అసైన్డ్ భూములు పేదలకు జీవనోపాధి కోసం కేటాయించబడ్డాయి కానీ అసైన్డ్ భూముల్లో అక్రమంగా కట్టడాలు నిర్మించడం, బదిలీ చేయడం చట్టవిరుద్ధం అని మరిచి కొంతమంది బడాబాబులు అధికారాన్ని,పలుకుబడి అడ్డం పెట్టుకొని సాగు కోసం గత ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో వ్యాపార వాణిజ్యలకోసం నిర్మించిన అక్రమ కట్టడాలు నిర్మించి ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలని సదాశివపేటకు చెందిన ప్రజా ప్రతినిధులు తాజా మాజీ పురపాలక పాలకవర్గం కొంతమంది నాయకులు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కు, రెవెన్యూ డివిజనల్ అధికారికి, మండల స్థాయి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులకు గురువారం వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలోని సర్వేనెంబర్ 592 / 1/2/1 అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్మించిన వారిపై రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి, వ్యాపార నిమిత్తం



లీజుకు ఇచ్చి అక్రమ సంపాదన చేపడుతున్న...అక్రమ కట్టడాలను కూల్చి వేసి , అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీన పరు చుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, తాజా మాజీ కౌన్సిలర్లు, పేట నాయకులు, తదితరులు ఉన్నారు.

## మహిళా శక్తి భవన నిర్మాణం పనులు పరిశీలన



కామారెడ్డి మే 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మహిళా శక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ వెనుక భాగంలో నిర్మిస్తున్న మహిళాశక్తి భవనం పనులను గురువారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళాశక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణం పనులను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు 5 కోట్ల రూపాయలతో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఇతర ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా జర్నలిస్ట్ ల సంఘీభావం



వేములవాడ, మే,8, తెలంగాణ పత్రిక.పహల్గం ఘటన తర్వాత భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం మద్దత్తు తెలిపింది. ఈ సందర్భంగా వేములవాడలోని తెలంగాణా చౌక్ వద్ద నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు అందరు జై భారత్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవాదులకు ప్రతి దాడిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూర్ ప్రతి దాడి చేయడం హర్షనీయమని అన్నారు. ఇక ముందు ఉగ్ర దాడులు జరగకుండా భారత ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకరి నరేందర్, కవ్వల సురేందర్, మోటం సంజీవ్, తోట శేఖర్, బొడ్ల భరత్, షాహిద్ పాషా, సదానందం, వెంకటమల్లు, ప్రసాద్, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## ఘనంగా గొంగిడి జన్మదిన వేడుకలు



గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద టె స్కబ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గొంగిడి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి.ఖలీల్, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, బీ ఆర్ఎస్వి మండలాధ్యక్షులు కొమ్మగల దయాకర్, గిరి కత్తుల శ్రీనివాస్, కొల్కొండ రాములు, పొన్నగాని మహేష్,మచ్చ చెన్నారెడ్డి, మద్దిల బాల్ రెడ్డి, నర్సిరెడ్డి వంగాల స్వామి, రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిటిఆర్ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవ తో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

ఇల్లంతకుంట మే 8 తెలంగాణ పత్రిక: ఇల్లంతకుంట మండలంలో నిరుపేద కుటుంబాలకు బియ్యం సహాయంతో పాటు ఆడపిల్లల పెళ్లిళ్లకు టేకు మంచాలు పంపిణీ చేస్తున్న బెంద్రంహౌ తిరుపతి రెడ్డి, నిరుపేదలకు అండగా తోచిన సాయం అందిస్తున్నాడు.హౌ పలు గ్రామాలలో వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాడు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ అనుకొని ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రయాణికులకు ఎందరికోహౌ దాహం తీరుస్తుంది. దాహం తీర్చిన వ్యక్తిగా గుర్తింపు పొందుతున్నాడు. అప్పుడప్పుడు మజ్జిగ పంపిణీ కూడా చేస్తున్నాడు. గురువారం రోజు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేయగా మహిళలు ప్రయాణికులు మజ్జిగ కోసం జనాలు పోటెత్తారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న తిరుపతి రెడ్డికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు మునుముందు మరి ఎన్నో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు



## ఆపరేషన్ సిందూర్, దేశ ఐక్యతకు
# నిదర్శనం రవీందర్ యాదవ్..

**- ఉగ్రస్థావరాలపై భారత్ దాడి శుభపరిణామం- పాక్ లోని ఉగ్ర వాదులను ఏరిపారేయాల్సిందే- కేంద్రం చర్యలకు మద్దతు తెలిపిన రవీందర్ యాదవ్పెహల్గామ్ ఘటన బాధాకరమైనది.. ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని రవీందర్ యాదవ్ వెల్లడి..**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 08,(తెలంగాణ పత్రిక)ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్కు ఆపరేషన్ సింధూర్తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. మరిన్ని ఉగ్రస్థావరాలను సైతం పాక్ లో లేకుండా భారత్ చేయాలని కేంద్రాన్ని కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పెహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలోనూ ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

## పబ్లిక్ స్థలాలలో అనుమతి లేకుండా ఫ్లెక్సీలను పెట్టినవారు చట్టరీత్యా శిక్షార్హులు, క్రిమినల్ కేసులు నమోదు

**- ఉల్లంఘించిన వారిపై న్యాయస్థానం నందు సంవత్సరం వరకు జైలు మరియు ఐదువేల జరిమానా వరకు శిక్ష- నేటి నుండి పట్టణంలో నూతన నిబంధనలు అమలు:ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 08 :- ఆదిలాబాద్ పట్టణంలో ఫ్లెక్సీలు మున్సిపాలిటీ శాఖ అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లయితే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయబడతాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఫ్లెక్సీ యాజమాన్యం ఫ్లెక్సీ ఏర్పాటు చేసే వారి వద్ద మున్సిపాలిటీ శాఖ తరపు నుండి ఏర్పాటు చేసే ప్రదేశం ఏర్పాటు చేసే సమయం రుసుము పూర్తి చేసిన తర్వాత అనుమతి తీసుకున్న ఫ్లెక్సీలను పబ్లిక్ స్థలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. తెలంగాణ లో బహిరంగ ప్రదేశాల వికృతీకరణ మరియు అసభ్యకరమైన మరియు అభ్యంతరకరమైన పోస్టర్లు మరియు ప్రకటనల నిషేధ చట్టం, 1997 తెలంగాణ చట్టం ప్రకారం మూడవ సెక్షన్ లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఒక సంవత్సరం జైలు శిక్ష ఐదువేల వరకు జరిమానా కొన్ని సందర్భాలలో జరిమానా జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నందున నియమ నిబంధనలను పాటించాలని సూచన. రేపటి నుండి పట్టణంలో ఫ్లెక్సీలు అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక. ఫ్లెక్సీలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని గమనించి పుట్టినరోజు వేడుకలలో ముఖ్యంగా ప్రమాదాలకు కారణమై ఒకరి పుట్టినరోజు మరొకరికి విషాదం కాకూడదని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు లేకుండా సూచన బోర్డులను ఏర్పాటు చేసినట్లు అదే విధంగా పట్టణంలో పూర్తిగా అనుమతులు లేకుండా ఎలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదని సూచించారు. ఈరోజు సాయంత్రం స్థానిక ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజుతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పి వివరాలను వెల్లడించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదాలకు కారణమయ్యే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఏర్పాటుకు నిషేధమని తెలుపుతూ, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకునే ముందు సరైన ప్రదేశం ఏర్పాటు చేసేంత సమయం రుసుము చెల్లించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. చట్టంలో ఆరవ సెక్షన్ ప్రకారం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పోలీసు శాఖ మరియు మున్సిపల్ శాఖ తీసివేసే హక్కు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## అసంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి

**- డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలి- కేసుల నమోదు, దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 08 :- ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు కేసుల రికార్డులను నవీకరిస్తూ ఉండాలి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వివరించాలి. సిబ్బంది కేటాయించిన విధులు, నిర్వహించే విధులపై సమీక్ష. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈరోజు సాయంత్రం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతన న్యాయం చేయకరించే విధంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలు వాటి పురోగతి దర్యాప్తు పై విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని వీర్య కాలికంగా పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తును పూర్తి చేసి కోర్టు నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా ఖచ్చితమైన గస్తీ నిర్వహిస్తూ అరికట్టాలను సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించే ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కేసుల నమోదులో జాప్యం జరగకుండా చూడాలన్నారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తిస్తూ, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది చేసే విధులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ జి మొగిలి, ఎస్సై మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్పు అడ్లూరు లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి మే 08(తెలంగాణ పత్రిక)గొల్లపెల్లి మండల కేంద్రంలో 17 కోట్ల నిధులతో నిర్మించబోయే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ పనులని త్వరగా ప్రారంభించి,పూర్తి చేసి మగ్గిడిలో ఉన్నటువంటి స్కూల్ నీ ఇక్కడికి త్వరగా తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ మరియు ఇంజనీర్ కు త్వరగా పనులు పూర్తి చేయాలని ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులు తాసిల్దార్ వరందన్ ,ఆర్ ఐ అనూష, మండల సర్వేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు శ్రీనివాస్ కాసారపు అరవింద్ గౌడ్, రమేష్ రెడ్డి రేవెల్లి లింగన్న గౌడ్, దాసరి తిరుపతి,గురుజల బుచ్చిరెడ్డి, నవీన్ మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు వెంకటేష్ గౌడ్, హరి కిరణ్, కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజా ఆరోగ్యానికి
# రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- రైతుల పేరుతో రాజకీయాలు మానుకోవాలి- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.- ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్.-మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు**



వేములవాడ, మే,8, తెలంగాణ పత్రిక.: ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 19 లక్షల 99 వేల విలువ గల 53 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు..అనంతరం బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కేకే కట్ చేశారు.వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు..గత ప్రభుత్వంలో అసలు గత ప్రభుత్వంలో ఎల్వోసి అంటేనే తెలియధని ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడేల అనేక మందికి ఎల్వోసి లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య పరంగా పేదలకు మెరుగైన సేవలు అందిస్తున్నమని వేములవాడ నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందు తలెత్తకుండా నూతనంగా రుద్ర%శీ%గి మండల కేంద్రంలో 1 కోటి 43 లక్షలతో, ఫాజుల్ నగర్ లో 1 కోటి 43 లక్షలతో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రైతులు ఎలాంటి అపోహలూ పెట్టుకోవద్దు వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నడుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో మంత్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వర్షం పడి తడిసిన ధాన్యాన్ని కూడా తప్పకుండా కొనుగోలు చేస్తన్నమన్నారు.. కొందరు కావాలని రైతుల ముసుగులో రాజకీయాలు చేస్తున్నారు.. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకుంటే ఇంటర్ మిడిట్ గోదాంలలో ధాన్యాన్ని నిలువ చేశామన్నారు.వారం పది రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తీ చేస్తామన్నారు.. ప్రతి రోజూ అధికారులతో ,రైతులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తున్నాం.. రైతులను అండం పెట్టుకొని రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. బిఆర్ఎస్ హయంలో 2021-22 లో 6 మే వరకు 1215 మెట్రిక్ టన్నుల,2022-23 లో మే 6 వరకు 32915 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే,ప్రజా ప్రభుత్వంలో 2023-24 6 మే వరకు 91560 మెట్రిక్ టన్నుల ధాన్యం,2024 ఇప్పటి మే 6 వరకు 112405 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు తేడాను గమనించాలి.. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ,రేవంత్ రెడ్డి రైతును రాజుగా చేయాలనీ ముందుకు పోతున్నాం మన్నారు.కొన్ని విషయాల పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పద్ధతి ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.. మీరూ అందించే సూచనల సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతున్నమన్నారు....త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా, కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ..



మల్యాల 08 మే తెలంగాణ పత్రిక పహల్గామ్ లో జరిగిన దాడికి వ్యతిరేకంగా గురువారం మల్యాల అంగడి బజార్ నుండి మార్కండేయ గుడి వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన 26 మంది అమాయకులు బలైన సంగతి తెలిసిందే. కాగా ఈ దాడికి నిరసన ర్యాలీ చేపట్టారు. భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనంద రెడ్డి, శనిగారపు తిరుపతి, జంగిలి హనుమంతు, ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, మిట్టీ శ్రీనివాస్, వీరబత్తిని ప్రతాప్, ముత్యాల నరసింహారెడ్డి, వినయ్, కోర వెంకటేష్,బండి రవి, కార్యకర్తలు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు త్వరగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ -**



మునగాల : మే 08 (తెలంగాణ పత్రిక ) ధాన్యం కొనుగోలు కేంద్రాల్లాలో ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలని కలెక్టర్ తెలిపారు. గురువారం మునగాల మండల పరిధిలోని విజయ రాఘవాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా కాంటా వేసి మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలంలోని బరాకత్ గూడెం, గణపవరం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పూర్తి కావడంతో వాటిని మూసివేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం రిజిస్టర్ లను పరిశీలించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. రవాణా చేయు సందర్భాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిమాండ్కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఏపీఎం నగేష్, ఆర్ఐ రామారావు, ఏ ఈ ఓ భవాని, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయమూర్తుల తీర్పుల్లో అభ్యంతరాలు..!



ఈ మధ్య కాలంలో న్యాయవ్యవస్థ విపరీతమైన విమర్శకు గురవుతున్నదనేది వాస్తవం. ఇందుకు కారణం తీర్పులు వెలువరించటంలో జరిగే అసాధారణ జాప్యం. కోర్టు ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత కేసు తీర్పును రిజర్వు చేసి,నెలల తరబడి తీర్పు వెలువరించక పోవడంతో సంబంధిత కక్షిదారులకి ఎవరికీ చెప్పుకోలేని దుస్థితి ఏర్పడుతుంది. సంబంధిత పిటిషన్లో వాదనలు ముగిసిన పిదప ఎంత కాలంలోగా హైకోర్టులు తీర్పులు వెలువరించవలసి ఉంటుందనే దానిపై చట్టాలచే నిర్దేశించబడిన నిబంధనలు ఏవీ లేవు. కానీ,ఈ విషయంలో సుప్రీంకోర్టు తన తీర్పుల ద్వారా హైకోర్టులకు స్పష్టంగా ఎన్నోసార్లు మార్గదర్శకాలు సూచించింది. ఒక సందర్భంలో, అలహాబాద్ హైకోర్టు వాదనలు విని తీర్పు వెలువరించక అసాధారణ జాప్యం చేసిన విషయం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకపోగా, ఏదేని హైకోర్టు న్యాయమూర్తి వాదనలు ముగిసిన కాలం నుండి ఆరు నెలల్లోగా తీర్పు చెప్పక పోయినట్లయితే, సంబంధిత ప్రధాన న్యాయమూర్తి ఆ కేసును మరో న్యాయమూర్తికి కేటాయించాలని ఉత్తర్వు లిచ్చింది. ఆ న్యాయమూర్తి వాదనలు విని తీర్పు చెప్పాలి. ఇంతవరకు బాగానే ఉంది కానీ, మరో న్యాయమూర్తి ముందు మరోసారి తాజాగా వాదనలు అంటే, కక్షిదారులకు ఖర్చుతో కూడుకున్న పని. ఉదాహరణకు గుజరాత్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పును సుప్రీంకోర్టు ముందుకు కక్షిదారుడు తీసుకుని వెళ్లాడు. ఆ వివరాల్లోకి వెళితే, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి 2023 మార్చి 1న ఒక కేసులో వాదనలు విని ఈ కేసు 'కొట్టివేయబడింది' అంటూ ముగించారు. కానీ కేసును కొట్టివేయడానికి గల కారణాలతో కూడిన తీర్పు వెలువరించే తేదీ విషయం ప్రస్తావించలేదు. తీర్పును కోర్టులో నూ డిక్టేట్ చేయలేదు. ఇదిలా ఉండగా, దాదాపు సంవత్సరం తర్వాత అనగా 2024 ఏప్రిల్ 30 తేదీన కక్షిదారుడికి కారణాలతో కూడిన తీర్పు సాఫ్ట్ కాపీ హైకోర్టు ద్వారా అందించబడింది. అయితే అందులోని తీర్పు తేదీ 2023 మార్చి 1వ తేదీగా ఉంది. కక్షిదారుడు చెప్పిన ఈ వాదనలో నిజా నిజాలు తెలుసుకోడానికి సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ నుండి నివేదిక తెప్పించుకుని పరిశీలించింది. అంతేకాకుండా 2023 సంబంధించి వీడియో రికార్డ్ చేయబడిన కోర్టు ప్రొసీడింగ్స్ను కూడా పరీక్షించి, పాత తేదీతో తీర్పును ఏప్రిల్ 30న వెలువరించినట్లు నిర్ధారించింది. దీంతో సుప్రీంకోర్టు ఆ ఆక్షేపిత తీర్పును పక్కకు పెడుతూ, కేసును తాజాగా విచారించి తీర్పు ఇవ్వటానికి మరో న్యాయమూర్తికి కేటాయించాల్సిందని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే హైకోర్టు కేసులోని వాదనలు ముగిసిన పిదప, సమయాభావం వల్లే, తీర్పులోని తుది ఫలితాన్ని మాత్రమే ప్రకటించాలనే అభిప్రాయానికి వచ్చినట్లయితే, కారణాలతో కూడిన పూర్తి తీర్పును రెండు నుండి ఐదు రోజుల్లో గా ప్రకటించాలని ఆదేశమిచ్చింది. లేదా తీర్పును రిజర్వు చేస్తూ, 6 నెలల్లోగా పూర్తి తీర్పును వెలువరించాలని పేర్కొంది. ఒకవేళ ఇలా జరగకపోతే కక్షిదారులకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా ఒసగిన హక్కును కోర్టు ఉల్లంఘన చేసినట్లవుతుందని అభివర్ణించింది. పైగా హైకోర్టులకు గతంలోనే మార్గదర్శకాలను నిర్దేశించినప్పటికీ మరోసారి గుర్తు చేస్తున్నామని ఒక తీర్పులో ఆవేదన వ్యక్తపరచింది. ఇక కొందరు న్యాయమూర్తులు కేసుల విచారణ సందర్భంలో బహిరంగంగా అనవసర, అభ్యంతరకర వ్యాఖ్యానాలు చేస్తూ ప్రజల దృష్టిలో చిన్న చూపుకు గురవుతున్నారు. ఒకహైకోర్టు న్యాయ మూర్తి ఒక కేసు విచారణ సందర్భంలో, భారత దేశంలోని ఒక భూభాగాన్ని పాకిస్తాన్గా అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రతిస్పందిస్తూ హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడే ప్రతి మాట ప్రజలకు కోర్టు ప్రొసీడింగ్స్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా చేరుతుందని, ఒక మతాన్ని లేదా ఒక ప్రాంతాన్ని పక్షపాత వైఖరితోమాట్లాడటం భావ్యం కాదని సలహా ఇచ్చింది. అలాగే ఒక హైకోర్టు న్యాయమూర్తి యువతుల లైంగిక ప్రవర్తనపై తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తీర్పులో ప్రస్తావించగా, న్యాయమూర్తులు తీర్పుల్లో కేసుకు సంబంధం లేనితమ వ్యక్తిగత అభిప్రాయాలు పేర్కొనడం సముచితం కాదని సుప్రీం కోర్టు ఆ హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను సూపర్ చెక్ చేసిన తహసిల్దార్



తుర్కపల్లి, మే 8 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం, బద్దు తండా గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సూపర్ చెక్ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జహంగీర్, పంచాయతీ కార్యదర్శి సాయి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీఐ శంకర్ గౌడ్



తుర్కపల్లి, మే 8 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను సిఐ శంకర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట రూరల్ సిఐ గా బుధవారం బాధ్యతలు తీసుకున్న అనంతరం తుర్కపల్లి గురువారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్ను సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తక్యుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్, పోలీసులు రవి నాయక్, శివ కుమార్ పాల్గొన్నారు.

## ప్రాణహిత చేవెళ్ల కు నిధులు మంజూరు చేసినందుకు షబ్బీర్ ఆలిని సన్మానించిన మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి , మే 8, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :సాగునీరు,త్రాగునీరు కామారెడ్డి నియోజకవర్గానికి అందించడమే నా లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలిపారు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రు. 23.కోట్లు మంజూరు చేసినందుకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఇంద్రకరణ్ రెడ్డి, రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, బిబిపేట్ మండల అధ్యక్షులు సుతారి రమేష్ యువ నాయకులు పిన్నం నాగేంద్ర వర్మ, నిమ్మ బాలరాజ్ కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## లక్ష్యాలకు అనుగుణంగా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి , మే 8 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలన చేసి లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం అంశాలపై సంబంధిత ఎంపీడీఓ, ఏపిఒ, సిడిపిఒ, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద 44,655 దరఖాస్తులు రావడం జరిగాయని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హత మేరకు 50 వేల రుణం కంటే ఎక్కువ ఉన్న రుణ దరఖాస్తులను సంబంధిత బ్యాంకు లకు రేపటిలోగా జాబితాలను పరిశీలనకు పంపించాలని తెలిపారు. అట్టి జాబితాలను బ్యాంకు అధికారులు పరిశీలించి ఈ నెల 14 లోగా పూర్తిచేయడం జరుగుతుందని, ఈ నెల 20 లోగా మండల కమిటీలు అట్టి దరఖాస్తులను, జాబితాలను పరిశీలన చేసి జిల్లా కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి జాబితాలను జిల్లా కమిటీ పరిశీలించి 30 లోగా జిల్లా మంత్రికి జాబితాలను మంజూరు నిమిత్తం సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. జూన్ 2 నాటికి అట్టి ఎంపిక చేసిన జిల్లా లక్ష్యానికి అనుగుణంగా 13,450 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు పై సమీక్షిస్తూ, జిల్లాలో అర్హత కలిగిన మంజూరు చేసిన వారికి ఇండ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ చేయడం జరిగినప్పటికీ కేవలం 25 శాతం మాత్రమే నిర్మాణాలు జరుగుతున్నాయని, నిర్మాణాలు ప్రారంభం కాని చోట్ల పనులు ప్రారంభించే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఎల్లారెడ్డి , జుక్కల్, కామారెడ్డి నియోజక వర్గాలలో కూడా మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి మంజూరు చేసిన లబ్ది దారులు ఇండ్ల నిర్మాణాలు చేసుకునే విధంగా పర్యవేక్షించి తెలిపారు. ప్రతీ రెండు మండలాలకు ఒక హౌసింగ్ ఏఈ లను కేటాయించడం జరిగిందని, ఏ ఈ లతో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలు త్వరగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో 22 మెడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నిర్మించాలని ప్రతీ గ్రామ పంచాయతీ కి 5 చొప్పున లక్ష్యం గా నిర్ణయించే. జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ , అంగన్వాడీ భవన నిర్మాణాలకు, స్కూల్ మరుగుదొడ్లు నిర్మాణాలకు ప్రతిపాదించాలని తెలిపారు.

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళా బృందం

## సైబర్ నేరాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన

కొడిమ్యాల. మే 08.తెలంగాణ పత్రిక.:కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని,ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయసహకారులు ఉంటాయని అన్నారు.వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు



వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు.గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని,నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు.మంత్రాలు, తత్రాలు,ముడనమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల సమస్యలపై అఖిలపక్షం పార్టీల నాయకులతో సమావేశం

## ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్

ఇల్లంతకుంట మే 8 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని. 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టాలని, బస్ స్టాండ్ ఆవరణలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ..2014:నుండి నేటి వరకు అనేక సార్లు యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తా రోకోలు చేపట్టడం జరిగింది, దీక్షలు కొనసాగుతున్న సందర్భం లో అప్పుడు టీడీపీ పార్టీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దీక్షలకు సంగీభావం తెలిపి సమస్యలపై పోరాటాలు చేస్తున్న మమ్మల్ని అభినందించారు,దశాబ్ది పోరాటాల పలితమే నేడు 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నారు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , అదే విదంగా మండల కేంద్రంలో



ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బస్ స్టాండ్ ఆవరణలో సులబ్ కాంప్లెక్స్ వెంటనే ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈ నెల 11ఆదివారం రోజున ఇల్లంతకుంట మండల సమస్యలపై అఖిలపక్షం పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, కావున మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు, యువకులు,సామాజిక ఉద్యమ కారులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ లకు అతీతంగా పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ సమావేశంలో బహుజన ఉద్యమ కారుడు ఏనుగుల లింగన్న, యువజన సంఘాల జేఏసీమండల కన్వీనర్ మామిడి విజయ్, దాసరి రవీందర్, పాల్గొన్నారు

# భారత సైనికులు చేసిన..ఆపరేషన్ సిందూర్ సక్సెస్ పై న్యాయవాదుల భారీ ర్యాలీ

కోరుట్ల (తెలంగాణ పత్రిక)మే 8 కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఉగ్రవాద శిబిరాలను సర్వనాశనం చేసిందని ఈ సక్సెస్ భారత్ సైనికులకు అంకితమని కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ అన్నారు. భారత సైనికులు చేసిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల లోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. భారత్ -పాక్ మధ్య జరుగుతున్న ఆపరేషన్ సిందూర్ లో భారత సైన్యం చూపిస్తున్న శౌర్యానికి సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కోర్టు నుంచి జాతీయ రహదారి వెంబడి బైకులపై న్యాయవాదులు జాతీయ జెండాలు పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ ప్రధాన కూడళ్ల వద్ద బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ..పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే క్రమంలో దేశ రక్షణకు ఇది కీలకమైన అడుగని పేర్కొన్నారు. ఆర్మీ వీరులు ధైర్య సాహసాలకు ప్రత్యేకంగా ఆపరేషన్ సింధూర్ నిలుస్తుందని మునుముందు భారత సైన్యం తీసుకునే చర్యలు ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లను పరిగెత్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో




కోరుట్ల బార్ ప్రెసిడెంట్ బైరి విజయ్ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్,జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సుతారి నవీన్ కుమార్,ఫసియోద్దీన్,లైబ్రరీ సెక్రెటరీ మద్రిపల్లి గంగాధర్,జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్,మరియు సీనియర్ న్యాయవాదులు గంద్ర ప్రవీణ్ కుమార్, తోకల రమేష్, ఆడెపు వినోద్,గాంధారి శ్రీనివాస్,గోసికొండ సురేష్ , జూనియర్ నాయవాదులు అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేష్, గణేష్,వివేక్,శ్రీనివాస్, అనిల్,రాజు, రాజేందర్,రమేష్,శివకుమార్ పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



గరిడేపల్లి: మే8 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వెలిదండ గ్రామంలోని భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం వెలిదండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన గరిడేపల్లి మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెంవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈరోజు జరిగిన గానుగ బండ రెవెన్యూ సదస్సులో 69 దరఖాస్తులు వెలిదండలో జరిగిన రెవెన్యూ సదస్సులో 269 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించటం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదస్సులలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ డీఈవో రాజేందర్ రెడ్డి ఏఆర్ఐ రాంబాబు ఎమ్మార్వై ప్రవీణ్ ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్న చిట్యాల పోలీసులు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,8(తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్నాడు. కాగా గురువారం మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్, చిట్యాల మండల కేంద్రానికి చెందిన అవినాష్, గుండా తిరుపతి, నేరేడుపల్లి గ్రామానికి చెందిన తుపాకుల రాజేందర్ లను చిట్యాల పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని ఎస్ఐ శ్రావణ్ కుమార్, ట్రైన్ ఎస్ఐ హేమతో కలిసి వారి మొబైల్ ఫోన్లను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను కనుగొన్న కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవికాలం సెలవులో నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లకుండా చూడాలని, మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని, మొబైల్ ఫోన్లు ఇచ్చే సమయంలో చైల్డ్ లాక్ ఆన్ చేసి ఇవ్వాలని, ఆన్లైన్ గేమ్స్ డౌన్లోడ్ చేయొద్దని, పిల్లల్ని తమ వ్యక్తిగత ఫొటోస్ సోషల్ మీడియాలో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్స్ కి దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.

## భారత సైనికులకు మద్దతుగా హనుమాన్ దేవాలయంలో పూజలు..



కొడిమ్యాల మే 08.తెలంగాణ పత్రిక.:భారతదేశ సైనికులకు మద్దతుగా విజయం సాధించాలని రామడుగు మండలం రంగ సాయి పల్లి గ్రామంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో 9 ఉగ్రవాద స్థావరాల పై దాడి చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టినారు.పాకిస్తాన్ ఉగ్రవాదులపై మొదలు పెట్టిన యుద్ధం విజయవంతం కావాలని భారత దేశ సైనికులకు ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలగకూడదని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కట్ట రవీందర్ మండల నాయకులు మునిగంటి శ్రీనివాస్ చారి రంగసాయి పల్లె గ్రామ బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ సీనియర్ నాయకులు జంగ వెంకట్ రెడ్డిరుద్రారం గ్రామ బూత్ అధ్యక్షులు ఓరుగంటి మహేష్ కోటగిరి ప్రశాంత్ చారి రంగసాయిపల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు యామ వెంకటేశం జంగమల్లారెడ్డి యామ వీరేశం గుడ్ల రాజయ్య జంగ లచ్చమ్మ యమ కనకవ్వ మండల లక్ష్మీరాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు..

## సాతంరాయి లో ప్రభుత్వ బడిబాట కార్యక్రమం.



శంషాబాద్ ప్రతినిధి మే 08 తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని సాతంరాయి గ్రామంలో గురువారం నాడు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులందరు ఇంటింటికి తిరిగి బడి ఈడు గల పిల్లలందరిను ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అడ్మిషన్ అయ్యేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. వందమంది విద్యార్థులను గ్రామంలో గుర్తించారు. వారందరినీ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ అయ్యేవిధంగా తల్లిదండ్రులను ఒప్పించారు. కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి సి. సుసింధర్ రావు ఉపాధ్యాయుల అందరితో సమీక్ష నిర్వహించారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులందరికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన శిక్షణ కార్యక్రమం కూడా ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియచెప్పాలని చెప్పారు. మండల విద్యాధికారి శ్రీ లక్ష్మణ్ నాయక్ గారు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు జలపల్లి నరేందర్, దయానంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



కామారెడ్డి, మే 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని మార్కండేయ ఆలయంలో నూతనంగా నాలుగు సీసీ కెమెరా లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై ప్రవంతి తెలిపారుమిగతా ఆలయాల పరిసర ప్రాంతాల్లో దొంగతనా లు జరగకుండా ముందస్తు గా నివారించుట కొరకు ఆలయాల ఆర్గనైజర్ ముందుకు వచ్చి తమ తమ ఆలయాల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని సహకరించాలని ఎస్సై కోరారు